


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్




ఆదివారం, 28 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 50 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




## వచ్చే 25 ఏళ్లలో

# వికసిత్ భారత్

## ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌పై చర్చ

### రాష్ట్రాల సహకారంతోనే సాధ్యం

నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్

ప్రధాని మోడీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ

పలు రాష్ట్రాల సిఎంల గైర్హాజరు..మమత వాకౌట్

వివరాలు వెల్లడించిన సిఎఇవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం

నీతి ఆయోగ్ భేటీ నుంచి మమత వాకౌట్

తను మాట్లాడకుండా మైక్ ఆఫ్ చేశారని ఆరోపణ

నిధుల గురించి ప్రస్తావిస్తే ఇలా చేస్తారా..అని మండిపాటు

న్యూఢిల్లీ,జూలై27(సూర్య వాస్తవం): వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత

మిగతా 2లో..

### పోలవరం బకాయిలు చెల్లించండి

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో బాబు భేటీ

న్యూఢిల్లీ,జూలై27 (సూర్య వాస్తవం): జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ భేటీ అనంతరం ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై పోలవరం

మిగతా 2లో..

## నీతి ఆయోగ్‌లోఎపి సమస్యలపై చర్చ

బడ్జెట్‌లో ఇచ్చినవన్నీ విభజన హామీలే

ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,జూలై27(సూర్య వాస్తవం): అమరావతి, పోలవరం,వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వంటివన్నీవిభజన చట్టంలో ఉన్నాయని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రత్యేక హోదా బదులు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి సహాయం చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. విభజన సమయంలో

మిగతా 2లో..





## ఆడపిల్లలను వేధిస్తే

# తాటతీయండి

### వెంకటగిరిలో పోకిరీల ఆట కట్టించండి

### ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం

### ఆర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారానికి పవన్ ఆదేశాలు

అమరావతి,జూలై27(సూర్య వాస్తవం): ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు. తనకు వచ్చిన దరఖాస్తులను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'జనవాణి - జనసేన - భరోసా' పేరిట పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండిఅని పోలీసులు ఆదేశించారు. తిరుపతిలో జులాయిల ఆట కట్టించండని అన్నారు. ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం జారీ చేశారు. ఆర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు ఇచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. అర్జీల స్వీకరణలో భాగంగా శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దీంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు.

మిగతా 2లో..

### జర్నలిస్టుపై దాడులు చేస్తే కఠిన చర్యలు తప్పవు: సి.ఎం, డిప్యూటీ సీఎం


-జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసిన బెదిరింపులకు పాల్పడిన తీవ్ర పరిణామాలు తప్పవు

పాలకపక్షమైన, ప్రతిపక్షమైన సహించేది లేదు

- సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి ప్రత్యేక ప్రతినిధి ( సూర్య వాస్తవం): జర్నలిస్టులపై దాడులు, జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ రావడంపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు.. జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసిన బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని, అది పాలకపక్షమైన ప్రతిపక్షమైన తీవ్ర పరిణామాలు

మిగతా 2లో..



### కమలాహారిస్‌కు భారీ విరాళం

కథనాలతో నెట్‌ఫ్లిక్స్ బాయ్‌కాట్‌కు పిలుపు

నెట్టింట్ జోరుగా సాగుతున్న చర్చ

వాషింగ్టన్,జూలై27(సూర్య వాస్తవం): ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట్లో హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా డెమోక్రాటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉన్న కమలా హారిస్‌కు ఆ ఓటీటీ సహ వ్యవస్థాపకుడు రీడ్ హేస్టింగ్స్ భారీ విరాళం ఇచ్చినట్లు కథనాలు వెలువడటమే అందుకు కారణం.

మిగతా 2లో..

## పోలవరం నిర్వాసిత కాలనీల్లో

# మంత్రుల పర్యటన

### బాబు ఆదేశాలతో.. ప్రజల కష్టనష్టాలపై ఆరా

### వారికి అండగా ఉంటామని హామీ

పోలవరం,జూలై27(సూర్య వాస్తవం): వైకాపా హయాంలో నిర్వాసితులను గాలికి వదిలేశారని ఏపీ మంత్రులు విమర్శించారు. గోదావరి వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను పరామర్శించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రుల బృందం శనివారం పోలవరం విలీన మండలాల్లో పర్యటించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి,

మిగతా 2లో..



## శ్రీశైలం జలాశయానికి

# భారీగా వరద

### సుంకేశుల నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ

### తుంగభద్రకు పెరిగిన వరద ప్రవాహం

శ్రీశైలం,జూలై27(సూర్య వాస్తవం): శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 2,97,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,683 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 2,92,861క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 99,736 క్యూసెక్కుల నీరు శ్రీశైలంకు చేరుకుంది.శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా, ప్రస్తుతం 866.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 127.5950 టీఎంసీలు ఉన్నాయి. 53,795 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు

మిగతా 2లో..

### ఉపాధి హామీ నిధులు రూ.250కోట్లు విడుదల

నీరు- చెట్టు కింద రూ.45కోట్లు విడుదల

ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్

అమరావతి,జూలై27(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపాధి హామీ నిధులు రూ.250కోట్లు, నీరు- చెట్టు కింద రూ.45కోట్లు విడుదల చేసినందుకు ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్‌ల

మిగతా 2లో..

### ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్య

కర్నూలు,జూలై27(సూర్య వాస్తవం): కర్నూలు నగర పరిధిలోని జగన్నాథగట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్య కలకలం సృష్టించింది. విజయనగరం జిల్లాకు చెందిన సాయి కార్తీక్ నాయుడు మూడో ఏడాది ఈసీఈ చదువుతున్నాడు. వేసవి సెలవుల అనంతరం ఈనెల 22 నుంచి తరగతులకు హాజరవుతున్నాడు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం ట్రిపుల్ ఐటీ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు విద్యార్థి తల్లిదండ్రులకు ట్రిపుల్ ఐటీ యాజమాన్యం సమాచారం ఇచ్చింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మీ ధర్నాకు మా సంఘీభావం

# ఎందుకు?

### బిజెపితో అంటకాగినందుకు ఇవ్వాలా?

మణిపూర్ ఘటనలపై నోరు మెదపనందుకా

ఎక్స్ వేదికగా .. జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఘాటు విమర్శలు




అమరావతి,జూలై27(సూర్య వాస్తవం): జగన్.. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. పార్టీ ఉనికి కోసం దిల్లీలో కపట నాటకం ఆడినందుకా? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా? 5 ఏళ్లు భాజపాతో అక్రమ సంబంధం పెట్టుకుని విభజన హక్కులు, ప్రత్యేక హోదాను వారికి తాకట్టు పెట్టినందుకా? మణిపుర్ ఘటనపై ఇన్నాళ్లు నోరెత్తని మీకు ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకురావడం విడ్డూరం అంటూ విమర్శలు ఎక్కుపెట్టారు. విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భాజపాకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్ఆర్ వ్యతిరేకించిన మతతత్వ భాజపాకే జై కొట్టారు కదా? మణిపుర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. అందులో జగన్ స్వలాభం తప్ప... రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమని తెలిసే కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపలేదు. సిద్ధం అన్న వాళ్లకు 11 మంది బలం సరిపోలేదా.. ఇప్పుడు కలిసి

మిగతా 2లో..

### భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు

అదనపు ఈవో వెంకయ్య చౌదరి

తిరుమల,జూలై27(సూర్య వాస్తవం): తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు శ్రీవారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం

మిగతా 2లో..

మీ ధర్నాకు మా సంఘీభావం

# ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..

పోరాడుదాం అంటున్నారని షర్మిల విమర్శించారు. ఏపీ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి షర్మిల తన సొంత అన్న అని చూడకకుండా జగన్‌పై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఏపీసీసీ చీఫ్ హోదా చేపట్టాక.. తన మాటలకు మరింత పదును పెట్టారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై సొంత అన్నపైనే షర్మిల ఎదురుదాడికి దిగారు. తాజాగా మరోసారి జగన్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ షర్మిల మాటల తూటాలు పేలారు. ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జగన్ ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ ధర్నాకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమితో పాటు విపక్ష ఇండియా కూటమి కూడా జగన్ ఆహ్వానం పంపారు. అయితే ఎన్డీయేలో ఉన్న టీడీపీకి వ్యతిరేకంగా మిత్రపక్షాలు మాట్లాడలేరు కాబట్టి వారంతా ధర్నాకు దూరంగా ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కీలక పార్టీల నుంచి పలువురు నేతలు జగన్ ధర్నాకు వచ్చి మద్దతు తెలిపారు. కానీ.. కాంగ్రెస్ మాత్రం దూరంగా ఉండిపోయింది. దీనిపై ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ధర్నాకు ఎందుకు మద్దతు ప్రకటించలేదని జగన్ ప్రశ్నించారు. దీనిపై తాజాగా షర్మిల్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలంటున్న జగన్ గారు... మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని అంటూ తిరిగిప్రశ్నించారు.

## భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు

మొదటిపేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సామాన్య భక్తులకు వేగంగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వేంకటేశ్వరుని ఆశీస్సులతో తితిదే అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెంకయ్య చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు.



## కమలాహారిస్‌కు భారీ విరాళం

మొదటిపేజీ తరువాయి..

ఆయన సుమారు 7 మిలియన్ల డాలర్లు విరాళం ఇచ్చినట్లు వాటి సారాంశం. ఒక రాజకీయ ప్రచారానికి ఇప్పటివరకు హేస్టింగ్స్ ఇచ్చిన పెద్దమొత్తం ఇదేనని సమాచారం. నిరాశకు గురిచేసిన డిబేట్ తర్వాత మేం మళ్లీ గేమ్‌లోకి వచ్చాం అని హారిస్‌ను ఉద్దేశించి హేస్టింగ్స్ వెల్లడించినట్లు తెలుస్తోంది. దాంతో క్యాన్సిల్ నెట్‌ఫ్లిక్స్ హ్యాష్‌ట్యాగ్ నెట్టింట్లో ట్రెండ్ అవడం మొదలైంది. నేను గతంలోనే ఆ పనిచేశా. మీరు క్యాన్సిల్ చేయకపోతే ఇప్పుడు చేయండి అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. మనకు ఎన్నో ఓటీటీలు అందుబాటులో ఉన్నాయి. దేశభక్తులారా ఏం చేయాలో మీకు తెలుసుగా..? ఆయన మద్దతుకు ప్రతిఫలం అందించండి అంటూ మరొకరు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. వీరంతా మాజీ అధ్యక్షుడు ట్రంప్ మద్దతుదారులని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. కొన్ని నెలల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇటీవల కాలంలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రంప్‌పై ఒక దుండగుడు హత్యాయత్నానికి పాల్పడటంతో ఆయనకు లభిస్తోన్న మద్దతు అనూహ్యంగా పెరిగింది. అదే సమయంలో ప్రత్యర్థి వర్గంలో మార్పులు జరిగాయి. అధ్యక్షుడు జో బైడెన్ పోటీ నుంచి వైదొలిగారు. హారిస్‌కు తన మద్దతు ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత నుంచి ఆమెకు స్వపక్షంలోను మద్దతు పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే ఆమెపై ట్రంప్ వర్గం నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## నీతి ఆయోగ్‌లోఎపి సమస్యలపై చర్చ

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్ర తెలంగాణకు తలసరి ఆదాయం రూ. 30 వేల తేడా ఉందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విభజన కంటే ఎక్కువ అధ్వాన్నమైన పరిస్థితికి ఏపీ పడిపోయిందని అన్నారు. తలసరి ఆదాయం పడిపోయిందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశం శనివారం నాడు జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఏపీకి రావాల్సిన నిధులు, కేటాయింపులపై చర్చించారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ ను కలిశారు. వీరి భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టుకు సహకరిస్తామని కేంద్ర బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన విషయం తెలిసిందే. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిగా సహకరిస్తామని కేంద్రం ప్రకటించినందుకు ఇటీవల ఏపీ క్యాబినెట్ కూడా కృతజ్ఞతలు తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పూర్తిస్థాయి ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను.. చంద్రబాబు కోరారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉన్నవే ఇచ్చారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం, అమరావతి నాశనం అయిపోయింది. ఇండస్ట్రీలు పారిపోయాయి. ప్రజలు ఎన్డీఏపై నమ్మకం పెట్టుకుని ఓటు వేశారు. రాష్ట్ర విభజన వల్ల అన్యాయం జరిగింది కాబట్టి ఏపీ పునర్నిర్మాణం కోసం సహాయం అడుగుతున్నాం. రాష్ట్రానికి నష్టం జరగడానికి కాంగ్రెస్ పార్టీ కారణం. జగన్ ఐదేళ్ల పాలన చూసి ప్రజలు ఎన్డీఏకి చారిత్రాత్మక విజయాన్ని ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత మాకు ఇచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన పాత బకాయిలే అడుగుతున్నాం. కొత్తగా ఇచ్చింది ఏమీ లేదు. కావాలని రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. స్వచ్ఛ భారత్, జల జీవన మిషన్‌లో గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పాలి. విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సిన వవే వచ్చాయి. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏదో ఇచ్చారన్నట్టు కొందరు రాజకీయం చేస్తున్నారు. చట్టం రూపకల్పన చేసింది కాంగ్రెస్ పార్టీయే. విభజన కంటే గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ పథకాల్లో గత ఐదేళ్లలో రాష్ట్రం చాలా రాష్ట్రాల కంటే వెనుకబడింది. ఏ మంత్రిత్వ శాఖ దగ్గరకు వెళ్లిన రాష్ట్రం వెనుకబడిన గణాంకాలే చూపిస్తున్నారు. పోలవరం, అమరావతి విషయంలో కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపాను. పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడానికి ప్రతిపాదనలను కేంద్రం ముందు ఉంచాము. ఏపీ క్యాబినెట్ చేసిన తీర్మానాన్ని అందజేశాను.

వచ్చే 25 ఏళ్లలో

# వికసిత్ భారత్

మొదటిపేజీ తరువాయి..

వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు.

మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ -2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరఫున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా.. తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం



వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. అంతే నామైక్‌ను మ్యూట్ చేసేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం 5 నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. విపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వక పోవడం అవమానకరం' అని సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం దీదీ విలేకరులతో అన్నారు.

ఇక ఈ భేటీని విపక్ష పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు బాయ్‌కాట్ చేశారు. వీరిలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఎంకే స్టాలిన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, భగవంత్ మాన్, సుఖ్‌విందర్ సింగ్ సుఖు ఉన్నారు. తాను నీతి ఆయోగ్ భేటీకి హాజరు కాలేనని కేరళ సీఎం విజయన్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నీతి ఆయోగ్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్ చేశారని ఆరోపిస్తూ ఆమె సమావేశం నుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపారని, రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంభించగానే వారు నా మైక్ ఆపేశారు. నేను మాట్లాడకుండా అడ్డుకున్నారు. ఎందుకు వివక్ష చూపుతున్నారని నేను ప్రశ్నించాను. విపక్షాల నుంచి హాజరైంది నేను ఒక్కదాన్నే. నన్నొక్కదాన్ని కూడా వారు ఆపారు. మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమే అని మమత ఆరోపించారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందికే వస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై భాజపా స్పందించింది. విపక్షాలకు చెందిన కొందరు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్‌ను ఒక వేదికగా మార్చుకున్నారని అన్నారు.


ఆడపిల్లలను వేధిస్తే

# తాటతీయండి

మొదటిపేజీ తరువాయి..

జనసేన కార్యాలయంలో ఈరోజు కొన్ని దరఖాస్తులను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. అయితే వెంకటగిరిలో మహిళలు, వృద్ధులను వేధిస్తున్నారంటూ ఓ మహిళ పంపిన అర్జీ పవన్‌ను కదిలించింది. వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్- తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్నారు. ఉదయం నుంచి డిప్యూటీ సీఎం తన కార్యాలయ సిబ్బందితో కలసి ప్రతి అర్జీని చదువుతున్నారు

. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన దరఖాస్తులతో పాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతో పాటు, సమస్య తీవ్రతను బట్టి అధికారులతో పవన్ మాట్లాడుతున్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలిపిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్‌లపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఎదుట బాధితురాలు వాపోయారు. సదరు యువకుల వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే



ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఆడ పిల్లలు, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

మొదటిపేజీ తరువాయి..

అధికారులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి శివారులోని సుంకేశుల జలాశయానికి వరద పోటెత్తింది. ఎగువ నుంచి 82,300 క్యూసెక్కుల వరద వస్తుండగా.. 20 గేట్లు ఎత్తిన అధికారులు నీటిని విడుదల చేశారు. దీంతో 75,220 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి తరలివెళ్తోంది. సుంకేశుల పూర్తి స్థాయి నీటి నిల్వ 1.235 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.507 టీఎంసీలుగా ఉంది. తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం పెరిగిందని డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జలాశయానికి 1,03675 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 1631.68 అడుగులకు గాను 100.52 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. పలు కాల్వలకు, నదికి 1,17,571 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



పోలవరం నిర్వాసిత కాలనీల్లో

# మంత్రుల పర్యటన



మొదటిపేజీ తరువాయి..

హోం మంత్రి వంగలపూడి అనితతో కూడిన మంత్రుల బృందం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించింది. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కాలనీని సందర్శించిన మంత్రులు.. అక్కడ నిర్వాసితులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలపై బాధితులు, అధికారులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీల్లో ఉన్న సమస్యలను బాధితులు మంత్రుల దృష్టికి తెచ్చారు. అనంతరం అక్కడి నుంచి వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట చేరుకున్న మంత్రులు గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసరాలు అందిస్తున్నామని, వరద తగ్గిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## ఉపాధి హామీ నిధులు రూ.250కోట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు తీరని ద్రోహం జరిగిందని, పంచాయతీ రాజ్ వ్యవస్థను కాపుడుకోవడానికి వైసీపీ హయాంలో పోరాటాలు చేసినట్లు రాజేంద్ర ప్రసాద్ చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీల నిధులు దుర్వినియోగం చేశారని రాజేంద్ర ప్రసాద్ ఆరోపించారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించకుండా వారిని వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ హయాంలో తాము ఎన్నో ఉద్యమాలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. తమ ఉద్యమాలు ఫలించి ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారం చేపట్టాకే నిధులు విడుదల చేసి తమను ఆదుకున్నట్లు రాజేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీల గౌరవ వేతనం పెంచేందుకు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీలకు సంబంధించి16డిమాండ్లతో కూడిన మెమోరాండంను ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్యే కావడానికి గత ప్రభుత్వం పంచాయతీరాజ్ నిధులను పక్కదారి పట్టించిందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఛాంబర్ సభ్యులు కృషి చేశారంటూ ఎమ్మెల్యే జి.శంకర్ భావోద్వేగాని లోనయ్యారు. కార్యక్రమానికి హాజరైన శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్‌తోపాటు అనంతపురం ఎమ్మెల్యే, రాప్తాడు ఎంపీపీగా పనిచేసిన ప్రసాద్‌ను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## జర్నలిస్టుపై దాడులు చెస్తే కఠిన చర్యలు తప్పవు: సి.ఎం, డిప్యూటీ సీఎం


మొదటిపేజీ తరువాయి..

ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఇకనుంచి జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న శిక్షలు కఠిన తరం చేస్తామని జర్నలిస్టు సంఘాలకు హామీ ఇచ్చారు .జర్నలిస్టులపై దాడులు అరికట్టడానికి కఠిన చట్టాలు తీసుకువచ్చి రక్షణ కల్పించాలని జర్నలిస్టు సంఘాల అభ్యర్థులను పరిగణలోకి తీసుకున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరపున సీఎం నారా చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జర్నలిస్టుపై దాడులు అరికట్టడానికి శిక్షలు కఠిన తరం చేస్తామని, జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తామని తెలియజేసినందుకు జర్నలిస్ట్ సంఘాలు ప్రత్యేక అభినందనలతో కూడిన కృతజ్ఞతలు తెలిపారు

## పోలవరం బకాయిలు చెల్లించండి

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టు అంశంపై చర్చించారు. తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు. పోలవరానికి సంబంధించి పాతబకాయిలు ఇవ్వాలని కోరామని తెలిపారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఇష్టారాజ్యంగా కేంద్రం నిధులను దారి మళ్లించిందని, ఇదే విషయాన్ని కేంద్రంలోని ఆయా శాఖలు చెబుతున్నాయన్నారు. నవంబర్ నాటికి పోలవరం నిధులు విడుదల చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, తెదేపా ఎంపీలు సీఎం చంద్రబాబు వెంట ఉన్నారు.



Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## పార్లమెంట్..నీతి ఆయోగ్‌ల ప్రతిష్ట పెరగాలి!

బడ్జెట్ సమావేశాల్లో కూడా అధికార పార్టీ తీరు మారడం లేదు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు నింపాదిగా, సమయోచితంగా, ప్రజలు మెచ్చుకునేలా సమాధానాలు ఇవ్వడంలో మంత్రులు విఫలం అవుతున్నారు. నీట్‌పై జరిగిన చర్చలో ఇది కనిపించింది. ఇకపోతే సమావేశాల సందర్భంగా నిత్యం సభలో ప్రధాని ఉండడం లేదు. సమస్యలను లేవనెత్తినప్పుడు లేచి సమాధానం ఇవ్వడం బాధ్యత. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఆందోళన వ్యక్తం అవుతున్న వేళ కనీసంగా కేంద్రం బాధ్యతగా ఇంతవరకు సానుకూల సమాధానం ఇవ్వలేదు. నీతి ఆయోగ్ సమావేశాల్లో చర్చలు కూడా నిష్ఫలం అవుతున్నాయి. అక్కడ కేంద్ర రాష్ట్రాల సమస్యలపై చర్చించడం లేదు. తాజాగా శనివారం జరుగుతున్న నీతి ఆయోగ్ సమావేశానికి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పంజాబ్, కేరళ, జార్ఖండ్ తదితర రాష్ట్రాల సిఎంలు దూరంగా ఉన్నారు. ఇది చాలా సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరం కేంద్రంపై ఉంది. వారు లేకుంటే ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యం లేనట్లుగా గుర్తించి, వారిని పిలిచి మాట్లాడాలి. ఇకపోతే బిజెపియేతర రాష్ట్రాల సిఎంలు లేవనెత్తే సమస్యలపై అధికార బిజెపి పార్టీకి చెందిన ఎంపిలు, కేంద్ర మంత్రులు ఎదురుదాడితో దాటవేయడం సరికాదు. బడ్జెట్‌లో లోటుపాట్లను గుర్తించి... ప్రధాని మోడీ కూడా ఎందుకు ఇలా జరిగిందో చూస్తానని చెప్పలేక పోయారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే నిధులు ఇవ్వకూడదా అన్నది చెప్పాలి. మీరిచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నారా అన్నది చెప్పాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ తదితర సమస్యలపై ఎందుకు చర్చించరో చెప్పడం లేదు. విభజన సమస్యలపై విధివిధానాలు లేకుండా పదేళ్లు గడిపారు. భారతదేశం,ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. అయితే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. పార్లమెంటులో చర్చ అన్నది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం,నిరంకుశత్వం ప్రబలి పోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. గతంలో వాజపేయ్, అద్వానీ, పివి నసింహారావుల హయాంలో కూడా సమస్యలపై చర్చ జరిగేది. వారు నిత్యం సమావేశాల్లో పాల్గొనే వారు. కానీ ప్రస్తుతం సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. నిరుద్యోగం, దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదు. ఏటా వరదలు వస్తున్నాయి. నీరంతా వృధాగా సముద్రంలో కలిసి పోతోంది. వరదల్లో ప్రజలు మునిగి పోతున్నారు. అయినా పట్టింపు లేదు. మోడీ పదేళ్ల అధికారంలో ఈ సమస్యలపై ఏనాడూ చర్చించ లేదు. సమస్యలను సమస్యగా చూడడం మానేశారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన ప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ప్రధాని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉంటుందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. పార్లమెంట్‌ను నడిపించేం దుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి.. సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. వారిచ్చే సూచనలను పరిగణన లోకి తీసుకోవాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభల కు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యల పై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజా సమస్యలు పార్లమెంట్ దాకా రావు. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేం దుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేం దుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. ఎందుకంటే నిరుద్యోగం వారికి కనపడడం లేదు. ధరల పెరుగుదల వారి లెక్కలోకి రావడం లేదు. వరదలు, ప్రజల బాధలు వారి లెక్కల్లో లేవోమో. ఇలాంటి పరిస్థితులను అధిగమించి కొత్త సంప్రదాయాలను నెల కొల్పాలి. భారత పార్లమెంట్ ప్రతిష్టను ఇనుమడింప చేయాలి. నీతి ఆయోగ్ ప్రతిష్టను కూడా పెంచేలా చేయాలి.

## దుర్గా మంటపాల నిర్వహణకు 365 కోట్లు

**మమత బెనర్జీ నిర్ణయంతో నిధులు వృధా**
**నిధుల దుర్వినియోగంపై విపక్షాల మండిపాటు**

కోల్‌కతా,జూలై27 : పశ్చిమ బెంగాల్‌లో దుర్గాష్టమి నవరాత్రులు అత్యతం వైభవంగా జరుపుకుంటారు. అతిపెద్ద పండుగైన దుర్గాదేవి నవరాత్రులకు రెండు నెలల ముందునుంచే భారీగా ఏర్పాట్లు చేస్తుంటారు. అయితే పండుగకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు మరోసారి శుభవార్త చెప్పారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులపై వరాల జల్లు కురిపించారు. బెంగాల్‌లోని 43వేల దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి 85వేల రూపాయలు ఇవ్వబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఇది గతేడాది ప్రకటించినదానికంటే 15 వేలు ఎక్కువ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే ఇప్పుడు వివాదానికి దారి తీస్తోంది. వాస్తవానికి.. దుర్గాదేవి మండపాలకు ప్రతి ఏడాది నిధులను పెంచేలా సీఎం మమతా బెనర్జీ 2011లో నిర్ణయం తీసుకున్నారు. 2011లో దుర్గాదేవి పండుగ నిర్వాహకులకు ఇచ్చే ప్రోత్సాహం 25 వేలతో ప్రారంభం కాగా.. తాజాగా.. 85 వేల రూపాయలకు చేరుకుంది. దుర్గాదేవి పూజా మండపాల నిర్వహణకు గతేడాది 70వేల రూపాయలు అందజేశారు. ఇక.. ఈ సంవత్సరం 85వేల రూపాయలు ఇస్తామని, వచ్చేయేడు లక్ష రూపాయలు ఇస్తామని మమతా బెనర్జీ ప్రకటించారు. అంతేకాదు.. దుర్గాదేవి మండపాలకు ఇచ్చే విద్యుత్ రాయితీని కూడా 75శాతానికి పెంచుతూ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. బెంగాల్ ప్రభుత్వ ప్రకటనలపై పెద్దయెత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కానీ.. దుబారా ఖర్చుల కోసం వందల కోట్లు కేటాయిస్తుందని మండిపడుతున్నారు. గతేడాది దుర్గాదేవి పూజా మండపాల కోసం 280కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వం.. ఈ ఏడాది 365 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. మొత్తంగా.. విమర్శల సంగతి ఎలా ఉన్నా.. బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్ బటన్‌నొక్కుడులోనూ అవినీతి

**పూర్తిస్థాయి విచారణ జరిపించాల్సిందే**
**మాజీమంత్రి దేవినేని ఉమ డిమాండ్**

విజయవాడ,జూలై27(సూర్య వాస్తవం):
ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు మీడియా ముందు మాట్లాడే ధైర్యం లేదని, అందుకే ఆయన తాడేపల్లి ప్యాలెస్‌లో బ్లూ మీడియాకు పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. 151సీట్లు గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు మీడియా ఎదుటికి రాలేదు, మరిప్పుడు 11సీట్లకే పరిమితమైనా రారా? అంటూ జగన్‌ను ప్రశ్నించారు. చెరువు మీద అలిగినవాడి పరిస్థితి ఏమైందో నేడు అసెంబ్లీపై అలిగిన జగన్ పరిస్థితి కూడా అంతే అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఐదేళ్లలో జగన్ రెడ్డి రూ.12,93,216 కోట్ల ఆర్థిక విధ్వంసం చేశారని, ప్రజలపై రూ.9,74,556కోట్ల భారం మోపారని మాజీ మంత్రి దేవినేని ఉమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ బటన్ నొక్కుడుతో పేద వర్గాలకు ఎంత వెళ్లాయో, తాడేపల్లి ప్యాలెస్‌కు ఎంత వెళ్లాయో ఆర్థికశాఖ లోతైన విచారణ జరపాలని మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా ఆయన ముఖంలో పశ్చాత్తాపం, పరివర్తన కనిపించడం లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ సిగ్గులేకుండా న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారని ఆయన మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి లేదని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. పోలవరం ప్రాజెక్టు 2,400మీటర్ల విస్తీర్ణం అని జగన్ మాట్లాడుతున్నారు, ఆయన ఇంజినీర్ ఎప్పుడు అయ్యాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. 2021సంవత్సరంలో కేంద్రం నుంచి డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ వచ్చి చెప్పేవరకూ వైసీపీ ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందని, వాళ్లు చెప్పేవరకూ వాస్తవాలు బయటకు రాలేదని ఆయన అన్నారు. ఏజెన్సీ మార్చి గత ప్రభుత్వం తప్పుచేసినట్లు కేంద్రం చెప్పిందని, జగన్ రెడ్డి మూర్ఖత్వంతో తీసుకున్న నిర్ణయం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు దేవినేని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని ఢిల్లీలో ధర్నా చేస్తారు గానీ అసెంబ్లీ వచ్చి మాత్రం ఆయన మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని పరిస్థితులపై ట్వీట్లు పెడుతున్న జగన్.. అసెంబ్లీకి మాత్రం రావడం లేదన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్‌లో నీలి మీడియాకు పరిమితం అయ్యారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ శాఖల నిర్వీర్యం

**గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనే అస్తవ్యస్తం**
**నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థల నిర్వీర్యం**
**మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం,జూలై27(సూర్య వాస్తవం):
వైసీపీ ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖలను జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అసలు పరిపాలనే లేకుండా చేశారు. నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులు కాలరాశారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలను వేధించిన అధికారులు, పోలీసులపై చర్యలు ఉంటాయని ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. జగన్ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి వారికి ఇష్టమొచ్చినట్లు వాడుకున్నారని మంత్రి ఆరోపించారు. ముఖ్యంగా కొంతమంది పోలీసులు అయితే వైసీపీ కార్యకర్తల్లా పని చేశారని మండిపడ్డారు. అన్యాయంగా కూటమి నేతలపై కేసులు పెట్టారని, జైళ్లల్లో వేధింపులకు గురి చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబును సైతం 50రోజులకు పైగా జైల్లో పెట్టి మానసిక క్షోభకు గురి చేశారని మండిపడ్డారు. మచిలీపట్నంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖలను జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అసలు పరిపాలనే లేకుండా చేశారు. నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులు కాలరాశారు. గత ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తిట్టిన బూతు పురాణాన్ని ప్రజలు విన్నారు. అందుకే ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో 90శాతానికి పైగా విజయంతో ప్రజలు కూటమికి పట్టం కట్టారు. పోలీసు సిబ్బందిని మాజీ ముఖ్యమంత్రి వైసీపీ కార్యకర్తల్లాగా మార్చుకున్నారు. బదిలీలు, చర్యలు పేరుతో వారిని భయపెట్టి ఇష్టం వచ్చినట్లుగా పని చేయించుకున్నారు. కొంతమంది పోలీసులు అయితే పూర్తిగా వైసీపీ నాయకుల్లా పని చేశారు. కూటమి ప్రభుత్వంలో పోలీసులు చట్టప్రకారమే పని చేస్తారని హామీ ఇస్తున్నా. అధికారులు కూడా అడ్డగోలుగా పని చేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. నిబంధనలకు విరుద్ధంగా పని చేసిన అధికారులపై భవిష్యత్‌లో చర్యలు తీసుకుంటామని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

జగన్ హయాంలో అక్రమ మద్యం, ఇసుక దోపిడీ విచ్చలవిడిగా సాగింది. డిస్టిలరీలను నిర్వీర్యం చేసిన వైసీపీ నేతలు స్వార్థ ప్రయోజనాల కోసం సొంత కంపెనీలు, బ్రాండ్లు సృష్టించి ప్రజలను మత్తుకు బానిసలుగా చేశారు. పేదల ఆరోగ్యాలతో ఆటలాడుకున్నారు. కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు పోవడానికి కారణం అయ్యారు. వీరి విధానాల వల్లే ఏపీలో గంజాయి, అక్రమ మద్యం పెరిగిపోయింది. రాష్ట్రంలో ఇకపై ఇలాంటి పరిస్థితులు ఉండవు. పీలో 4,380మద్యం షాపులను 2,934కు తగ్గించినట్లే తగ్గించి మళ్లీ 3,392కు పెంచారు. అమ్మకాల్లో రూ.99వేల కోట్లు నగదు రూపంలోనే వచ్చినట్లు ఎక్సైజ్ శాఖపై సీఎం చంద్రబాబు రిలీజ్ చేసిన శ్వేతపత్రంలో వెల్లడయ్యింది. వైసీపీ ప్రభుత్వం కల్తీ లిక్కర్‌తో పేదల జీవితాలను చిదిమేసింది. ఇకపై రాష్ట్రంలో అలాంటి పరిస్థితులకు స్వస్తి పలుకుతాం. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా ముందుకు వెళ్తుందని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పుకొచ్చారు.

## వరదలతో అంటువ్యాధుల ప్రమాదం

**పారిశుధ్య పనులకు పెద్దపీట వేయాలి**
**సీజనల్ వ్యాధుల నివారణకు ఇదే మార్గం**

విజయవాడ,జూలై27 ):
ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాలం వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు.

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో ప్రజల నిర్లక్ష్యం కారణంగా నగరం కంపు కొడుతోంది. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ఏలూరులో వింతవ్యాధి గతంలో ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇటీవలి వరదల వల్ల ఉభయ గోదావరిజిల్లాల్లో అంటువ్యాధుల ప్రమాదం ఏర్పడింది. బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రజలు నడుం బిగిస్తేనే మంచిది.



## బలహీన వర్గాలకు.. రక్షణ కల్పించండి..

**రాష్ట్ర డిజీపీకి, 'ఎమ్ హెచ్ పీ ఎస్'నేత షిబ్లీ వినతి**
**వైసీపీ కుట్రలను ఓ కంట పసిగట్టాలి..**
**విద్వేష శక్తులకు. అడ్డు కట్టవేయాలి..**

విజయవాడ,అమరావతి, సూర్యవాస్తవం,ప్రతినిధి:
రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావును మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపిని దుశ్శాలువతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. అనంతరం సమితి అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి, డిజిపితో రాష్ట్రంలో యస్టీ, యస్సీ, బిసీ, మైనారిటీలపై ఎటువంటి దాడులు జరగకుండా రాష్ట్రంలో





శాంతి భద్రతలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో జగన్ ప్రభుత్వ హయాంలో యస్సీ, యస్టీ, బిసీ, మైనార్టీలపై విపరీతమైన దాడులు జరిగాయని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొన్ని దాడులకు సంబంధించి కేసులు కూడా నమోదు చేయకుండా వైసిపి నాయకులు తమ వితండవాదాన్ని ప్రజలపై రుద్దాయని గుర్తు చేశారు. ఇదే క్రమంలో నేడు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కులమతాలను అడ్డు పెట్టుకుని వైసిపి మత రాజకీయాలతో రాష్ట్రంలో అశాంతి వాతావరణం సృష్టించాలని భావిస్తోందని, ఇందుకు పోలీసు శాఖ తగు చర్యలు తీసుకోవాలని, అలాగే సోషల్ మీడియా వేదికగా మతవిద్వేషాలకు పాల్పడేవారిపై నిఘా ఉంచి, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఫారూఖ్ షిబ్లి డిమాండ్ చేశారు. అందుకు డిజిపి ద్వారకా తిరుమలరావు ఖచ్చితంగా శాంతి భద్రతల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని, సమితి సహకారం కూడా పోలీసు శాఖకు అవసరమని డిజిపి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారూఖ్ షిబ్లితో పాటు, టిడిపి నాయకులు వాహిద్, సమితి సభ్యులు మౌలానా హుస్సేన్ సాబ్, ఇఫ్తేఖార్ అహ్మద్, అబ్దుల్ గఫూర్, అన్వర్ పాల్గొన్నారు.

## రెండున్నర కోట్ల నగదుకేసు ఛేదన

**పారిపోయిన ఉద్యోగిని పట్టుకున్న పోలీసులు**
**ఎటిఎం నగదుతో పరారైన ఉద్యోగి పట్టివేత**

రాజమండ్రి,జూలై27(సూర్య వాస్తవం): సంచలనం సృష్టించిన రెండున్నర కోట్ల నగదు దోపిడీ కేసు నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. కేవలం 12 గంటల్లోనే ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మీడియాతో మాట్లాడుతూ... హెచ్‌డీఎఫ్‌సీకి సంబంధించిన హిటాచీ ప్రైవేట్ సంస్థ ఉద్యోగులు అశోక్ కుమార్, రాజబాబు లు ప్రతీరోజు ఏటీఎంలలో నగదు నింపుతారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో అశోక్ కుమార్ రూ.2.20 కోట్ల నగదుతో పరారయ్యాడన్నారు. ఐదు పోలీస్ బృందాలతో గాలించామని... కొత్తపేటలో షిఫ్ట్ కారును వదిలి సెల్‌ఫోన్ విడిచి పెట్టి పరారైనట్లు గుర్తించామన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి నిందితుడ్ని పట్టుకున్నామని తెలిపారు. 50 వేలు కారు అద్దెకు ఇచ్చారన్నారు. రూ.2.20 కోట్లు నిందితుడు నుంచి రికవరీ చేశామన్నారు. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా రికవరీ చేశామని తెలిపారు. నిందితుడిని 12 గంటల లోపే పట్టుకున్నామని తెలిపారు. నిందితుడు నాలుగేళ్ల నుంచి హిటాచీ సంస్థలో పని చేస్తున్నాడని.. విలాసవంతానికి అలవాటుపడి రెండు వారాలుగా దోపిడీకి పథకం చేసుకున్నాడన్నారు. ప్రతీరోజూ ఏటీఎంలలో నగదు పిల్ చేయటం వల్ల ఎక్కువ డబ్బుతో వ్యాపారం చేయాలనే కోరికతో ఇలాంటి దారుణానికి పాల్పడినట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితుడిని మండపేట సమీపంలో పట్టుకున్నట్లు చెప్పారు. బ్యాంక్‌లు ఏటీఎంలలో నగదు నింపే బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తున్నారని.. బ్యాంక్‌లను కూడా జీపీఎస్‌తో అనుసంధానం చేస్తామన్నారు. సీసీ కెమెరాలు కూడా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో పోలీస్ ప్రజలకు మరింత దగ్గరవుతుందని... రాత్రిపూట రోడ్లపై తిరిగే నేరస్తులను కట్టడి చేస్తామని ఎస్పీ నరసింహ కిషోర్ వెల్లడించారు. పోలీసుల క్విక్ రియాక్షన్‌పై అభినందనలు వెల్లువెత్తున్నాయి. బీఆర్ అంబేదక్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరంపురం మండలానికి చెందిన వాసంశెట్టి అశోక్ కుమార్ హెచ్‌డీఎస్‌సీలో ఉద్యోగం చేస్తున్నాడు. అశోక్ కుమార్ ఏటీఎంలలో నగదు నింపే ఉద్యోగి. ఈ క్రమంలో ఎప్పటిలాగే తోటి సిబ్బందితో కలిసి దానవాయిపేట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుంచి రెండున్నర కోట్లు నగదు తీసుకొని ఏటీఎంలలో నగదు నింపేదుకు అశోక్ బయలుదేరాడు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు చెందిన 19 ఏటీఎంలలో రెండున్నర కోట్ల రూపాయలు ఫిల్లింగ్ చేయాల్సి ఉంది. అయితే మార్గమధ్యలోనే తోటి సిబ్బంది కళు గప్పి నిందితుడు నగదుతో ఉడాయించాడు. విషయం తెలిసిన బ్యాంకు అధికారులు నిందితుడిపై రాజమండ్రి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు అశోక్‌కుమార్ కోసం గాలింపు చర్యలు చేపట్టి 12 గంటలలోపే నిందితుడు అశోక్‌ను అరెస్ట్ చేశారు.

## ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఊరుకుంటామా?

హైదరాబాద్,జూలై27(సూర్య వాస్తవం): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చ సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి 'తొడగొట్టాడు. ఈ ఘటనతో అసెంబ్లీ అంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది.. అసలేం జరుగుతోంది..? ఎందుకింత రచ్చ..? ఎమ్మెల్యే ఎందుకు ఇంత సడన్‌గా ఊగిపోయి మరీ తొడగొడుతున్నారు..? అంటూ సభ్యులంతా ఆయన వైపే చూడసాగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పట్నుంచీ.. 'ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదు.. ఏ క్షణమైనా పడిపోతుంది..' అంటూ అటు బీజేపీ.. ఇటు బీఆర్ఎస్ నేతల నుంచి పెద్ద ఎత్తున చాలెంజ్‌లు వస్తూనే ఉన్నాయి. ఆఖరికి అసెంబ్లీ సమావేశాలకు ముందు కూడా ఇవే మాటలు వచ్చాయ్. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి చిర్రెత్తుకొచ్చింది. అరే.. బై ప్రతిసారి ఈ పడగొడతాం.. పడగొట్టుడు ఏంది అంటూ అసెంబ్లీలోనే ఆగ్రహంతో ఊగిపోయారు. 'ఎవరైనా సరే ప్రభుత్వాన్ని పడగొడతాం అంటే ఊరుకొనేది ప్రసక్తేలేదు. ప్రభుత్వానికి సహకారం ఇవ్వండి అంతే తప్ప.. ఊరికే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతాం.. పడ గొడతాం అంటే మేము తొడగొడతాం' అని రామ్మోహన్ రెడ్డి గట్టిగానే మాట్లాడేశారు. మాటలే కాదు చేతల్లోనే తొడగొట్టి పరిగి ఎమ్మెల్యే మరీ చూపించారు . ఎమ్మెల్యే తొడగొట్టుడుతో ఒక్కసారిగా అసెంబ్లీ మొత్తం సైలెంట్ అయిపోయింది. రెండు నిమిషాల తర్వాత తేరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బల్లలు చరిచారు. అయితే ఇలా చేయడం అనేది ప్రతిపక్షాలకు ఒక మేసేజ్.. రెండోసారి ఇలా అనకుండా ఉండటానికే అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే.. ప్రజా సమస్యలపై గళం వినిపించి పరిష్కరించాల్సిన అసెంబ్లీలో తొడగొట్టడమేంటి..? అని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అయినా పరిగి ఎమ్మెల్యేకు వివాదాలు కొత్తేమీ కాదని.. పరిపాటిగా వస్తున్నాయని విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### -ఉదారత చాటిన స్నేహబంధం

పత్తికొండ ( సూర్య వాస్తవం):
వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అకాల మృతి చెందాడన్న



విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు స్నేహితులతో ఫోన్ పే ద్వారా నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి తల్లికి అందజేశారు....వివరాల్లోకి వెళ్తే.... పత్తికొండ పట్టణానికి చెందిన నరేష్ మృతి చెందాడు. బుల్స్ అండ్ ఈగల్స్ బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.8 వేలును సేకరించారు. ఆ నగదును స్నేహితుని తల్లికి అందజేశారు.

## జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ లను నియమించండి...

### -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్

నంద్యాల ( సూర్య వాస్తవం):
నంద్యాల జిల్లాలోని మండలాలలో రెగ్యులర్ లేదా ఇంచార్జి తహసీల్దార్ లను నియమించాలని సిపిఐ (యం యల్ ) జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. అనంతరం నంద్యాల పట్టణ తహసీల్దార్ కార్యాలయం ముందు ఆయన మాట్లాడుతూ మండలాలలో తహసీల్దార్ లను నియమించడం లో ఉన్నతాధికారులు విఫలమైయారని రవిరాజ్ ఆరోపించారు. తహసీల్దార్ లేకపోవడం వలన ఎంతోమంది విద్యార్థుల చదువులు ప్రశ్నర్థకంగా మారాయని వారు ఆరోపించారు విద్యార్థులకు కుల



ధ్రువీకరణ పత్రాలు లేకపోతే విద్యా సంస్థ లలో చేరిపించుకోమని అవి లేని యడల విద్యార్థులను రావద్దు అని చెప్పడంతో వారి భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారన్నారు ఇకనైనా ఉన్నతాధికారులకు చిత్తశుద్ధి ఉంటే నంద్యాల జిల్లా లోని మండల రెవిన్యూ కార్యాలయాలలో తహసీల్దార్ లను నియమించాలని వారు డిమాండ్ చేశారు

## డ్రైనేజ్ కుంట కాదు..... రహదారి

### -అస్తవ్యస్తంగా కోడుమూరు డ్రైనేజీ

కోడుమూరు (సూర్య వాస్తవం):
కోడుమూరు పట్టణంలోని స్థానిక లక్ష్మీ నగర్ లోనీ రహదారులు డ్రైనేజీ కుంటల కనిపిస్తున్నాయి. మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజీ కాలువల గుండా మురుగునీరు ప్రవహించే





మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని స్థానికులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. కోడుమూరు వ్యాపార సముదాయాల ముందు మురుగు నీరు ఉన్నప్పటికీ ఈ విషయమై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. దుర్వాన వెదజల్లుతుండటంతో పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు

## కల్లూరులోకనులపండువు గా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం

లేపాక్షి జులై 27 (సూర్య వాస్తవం).
లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలోశనివారం సాయంత్రం ఆశేష భక్తుల నడుమ వేదమంత్రాలతో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి



కళ్యాణ మహొత్సవ కార్యక్రమం కనుల పండువుగా సాగింది,ఈసందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పంట పొలాలు పచ్చగా కళకళలాడుతూ రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న ఆకాంక్షతో గ్రామస్తుల సహకారంతో చిలమత్తూరుకుచెందిన ప్రముఖ హరికథ పితామహుడు వేణుగోపాలచారిగత18 రోజులుగా కల్లూరు గ్రామంలో ప్రతి దినం రాత్రి వేళలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి హరికథ కార్యక్రమం నిర్వహిస్తున్నారు, చారిత్రక చరిత్రలో వీరబ్రహ్మేంద్రస్వామి మరపురాని ఘట్టంగా నిలిచిపోయారని ఆయన్ని చూడలేకున్నాఆయన గూర్చి పుస్తకాల్లోచదివి తెలుసుకోవడం,ఆయన చరిత్ర గూర్చి మహా పండితులు చెప్పే ఉపన్యాసాలువినితరించడం జరుగుతున్నాయి, ఇందులో భాగంగానే గ్రామస్తుల సూచన మేరకు హరిదాస్ వేణుగోపాలచారి ప్రజలకుఅర్ధమయ్యే విధంగా హరికథ ఉపన్యాసాలిస్తూ ప్రజలను అలరింప చేస్తున్నారు,హరికథ కార్యక్రమంలోభాగంగా శనివారం సాయంత్రం హరిదాస్ వేణుగోపాల చారి ఆధ్వర్యంలో స్థానిక వేద పండితులు శ్రీనివాస్ మూర్తి,ప్రకాష్ రావు, ఫణి భూషణ్ శర్మ నాగరాజ్ గారి వేదమంత్రాలతో వీర బ్రహ్మంగారి కళ్యాణోత్సవం నిర్వహించారు,శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి,గోవిందమ్మల ఉత్సాహ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు నిర్వహించి వివిధ రకాల పూలంకరనతో అలంకరించి పెళ్లి పీటలపై అధిరోహించారు,హిందూ సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తుల తో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల వారు విరివిగాపాల్గొని స్వామివారి కళ్యాణోత్సవం తిలకించి తమ భక్తిని చాటుకున్నారు

## విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవాలి

### సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న

సిద్దవటం సూర్యవాస్తవం
విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం






సాయంత్రం విద్యార్థులకు క్రమశిక్షణపై ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ మీ తల్లి దండ్రులు ఎంతో కష్టపడి మీరు ఉన్నత మైనస్థాయికి ఎదగాలని పాఠశాలలకు పంపిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్న భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలన్నారు. చదువుకుంటే మంచి ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి అంకిత భావంతో పట్టుదలతో చదువు కోవాలన్నారు. ప్రభుత్వ హాస్టల్ లలో కూడా మంచి వసతిని ప్రభుత్వ సమకూర్చిందన్నారు. ఎదైనా సమస్యలు వస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయులకు తెలియకుండా పాఠశాల నుంచి ఎవరూ కూడా ఎక్కడికీ వెళ్లకూడదని విద్యార్థుకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీరాములు, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రాజు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపాలి

### బద్వేల్ ఏడీఏ నాగరాజ

సిద్దవటం సూర్యవాస్తవం
రైతులు పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపాలని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ తెలిపారు. మండల కేంద్రమైన





సిద్దవటంలోని ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో శనివారం ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు అధ్యక్షతన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ మాట్లాడుతూ ఉపాధి హామీ లో పండ్లతోటలు, న్యూట్రీ గార్డెన్స్. సంపద సృష్టి కేంద్రాలు సీసీఆర్సీ కార్డులు, పి.ఎం కిసాన్ వెరిఫికేషన్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. ఇటీవల జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైమరీ సెక్టార్ మీటింగ్లో వారి సూచనలు, సలహాల మేరకు మండల స్థాయి కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించామన్నారు. ప్రతి పాఠశాల, అంగన్వాడీ సంక్షేమ వసతి గృహాల్లో న్యూట్రీ గార్డెన్స్ (పెరిటి తోటలు) ఏర్పాటు చేయాలన్నారు. అన్నీ శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. మండల సమగ్రాభి వృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం పండ్ల తోటల పెంపకంకు సంబంధించిన దరఖాస్తులును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి విలియంరాజు, వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు మాధవీలత, ఉపాధి ఏపీఓ నరసింహులు. ఉద్యాన శాఖ అధికారి భరతకుమార్ రెడ్డి, ఇన్చార్జి ఈఓపీఆర్డీ లక్ష్మినరసయ్య, పంచాయతీ కార్యదర్శులు, రైతుసేవా కేంద్రం సహాయకులు, ఉపాధి హామీ టెక్నిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్ఘాంతపోయే నిజాలు బయట పడుతున్నాయి..

### రాజంపేట పార్ల మెంట్ టిడిపి అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్...

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ :
మదనపల్లెలో సంచలనం రేపిన సబ్ కలెక్టర్ కార్యాలయం లో అగ్ని ప్రమాదంలో నిర్ఘాంతపోయే నిజాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని రాజంపేట పార్ల మెంట్ టిడిపి అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్ ఆరోపించారు. శనివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ లోని టీడీపీ కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వైఎస్ఆర్సిపి నేత, మాజీ మంత్రి కుటుంబ సభ్యులు పేరుతో జరిగిన భూ ఆక్రమణలను ఆధారాలతో బయట పెట్టారు. గత మూడు రోజులు గా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి వందలాదిగా బాదితులు వచ్చి మాజీ మంత్రి కుటుంబం పై చేస్తున్న పిర్యాదు లే ఇందుకు నిదర్శనం అన్నారు. ముఖ్యం గా మదనపల్లి మండలం వలస పల్లె లో సర్వే నెంబర్ 55/8,9, లో 3.39 ఎకరాలు అసైన్ ల్యాండ్ ను ఫ్రీ హోల్డ్ లో చేర్చడం జరిగిందన్నారు. అలాగే బికే పల్లి లో 525/1 లో ఇరిగేషన్ చెక్ డ్యామ్ ను పగుల గొట్టి మంత్రి సతీమణి పేరుతో ఫ్రీ హోల్డ్ లో పెట్టారన్నారు. పరిసరాల్లోని సర్వే నెంబర్లు అదే విధంగా చేర్చా రన్నారు. రేణిగుంట ఎయిర్ పోర్ట్ సమీపంలో పది ఎకరాలు ఫ్రీ హోల్డ్ లో పెట్టడం వెలుగు చూసిం దన్నారు. ఇలాంటివి బయటకు రాకుండా సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు మాయం చేయడానికి మంటలు రేపారని ఆరోపించారు. రాష్ట్రం లో ఎన్డిఏ కూటమి అధికారం లోకి వచ్చిన 40 రోజుల్లోనే 34 మందిని చంపారని మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. వారు చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉంటే పేర్లు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. సొంత బాబాయ్ ని %అ%హత్య చేస్తే ఢిల్లీ లో ధర్నా చేయలేదని నేడు రాష్ట్రం పరువు దేశ రాజధాని లో తియ్యడం కోసం ధర్నా చెయడాన్ని తప్పు పట్టారు. రాష్ట్ర పతి వద్ద రాష్ట్రం లో రాష్ట్రపతి పాలన పెట్టాలని పిర్యాదు చేయడం, అసెంబ్లీలో ప్రతి పక్ష నాయకుడి హోదా ఇవ్వాలని కోర్ట్ కు వెళ్లడం వంటి ద్వంద వైఖరి ని తప్పు పట్టారు. నాయకులు





అన్వర్ బాషా, విజయమ్మ లు మాట్లాడుతూ రాష్ట్రం లో వైసీపీ నాయకులు భూ దందా లు వెలుగు చూస్తున్నాయని, ప్రజలు నేడు దైర్యంగా ముందు కొచ్చి పిర్యాదు లు చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్య మంత్రి కి చంద్రబాబు ను విమర్శించే స్థాయి లేదన్నారు. డీకేటి భూములు దోచుకొని, దాచుకొన్న నాయకులు పారిపోయే పరిస్థితి లో వున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో నాయకులు విద్యా సాగర్, ప్రభాకర్ లు పాల్గొన్నారు

## నిలిచిపోయి ముగ్గురాయి ఎగుమతులు...

### 30 వేల మంది కూలీల బతుకులు ఆగమ్యగోచరం

### -అయోమయంలో కూలీలు



రైల్వే కోడూరు సూర్య వాస్తవం: ప్రసిద్ధిగాంచిన మంగంపేట ముగ్గురాయి రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట నందు ఏపి ఎండిసి ముగ్గురాయి గనుల నుండి రాయిని బయటికి తీస్తున్నా మిల్లులకు చేరవేయక పోవడంతో కూలీలు చాలా మంది కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుంచి జీవనోపాధి కొరకు వచ్చిన కూలీలు ముగ్గురాయి మిల్లులలో పనిచేసేందుకు కర్నూలు, అనంతపురం, తాడిపత్రి, గుత్తి తదితర ప్రాంతాల నుండి జీవనం కోసం వచ్చిన కూలీలు ముగ్గురాయి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల కూలీలకు ఉపాధిలేక మిల్లులు మూసి వేయడంతో,దూర ప్రాంతాల నుండి కూలీలు వారు కుటుంబ బాధ్యతలు, ముఖ్యంగా వారి పిల్లల చదువులు, నిలిచిపోయే పరిస్థితులు మెండుగా ఉన్నాయిని, మరి కొందరు తిండికి కూడా లేక కష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. దాదాపు 30 వేల పైచిలుకు కూలీలు ఉన్నారని, వీరిలో కొంతమంది కూలీలు ముగ్గురాయి మిల్లులపై ఆధారపడి జీవిస్తున్నారని అంచనాలు విపరీతంగా చాలా వరకు ఉన్నాయిని ముగ్గురాయి గనుల్లో పనిచేసే కూలీలు అంటున్నారు. గతంలో లేని విధంగా ఇప్పుడు కష్టాలను ఎదుర్కొవలసి వస్తుందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి చేయడం ఆనందమే కానీ అందుకు అనుమతి, నిధులు వచ్చాయా

### - వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):
అభివృద్ధి చేయడం ఆనందమే కానీ అందుకు అనుమతి, నిధులు వచ్చాయా అని తెలపాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తాము అభివృద్ధి పనులకు అడ్డంకి కాదని, కానీ ముఖ్యమంత్రి ఆదేశాలు, నిధుల మంజూరు కాకుండా పనులు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక



ఆంధ్రకేసరి రోడ్డులో ఇటీవల 100 అడుగుల రోడ్డు విస్తరణ నిమిత్తం ఇల్లు, దుకాణాలు, నూర్ బాష మస్జిద్, ఖబరస్తాన్ కూడా విస్తరణకు మార్కింగ్ వేశారని, ఈ విషయమై ప్రజలు స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసికొని రాగా, తాము మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులను సమాచారం కోరగా, వారు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆదేశాల మేరకే మార్కింగ్ చేశామని చెప్పారని వివరించారు. ప్రొద్దుటూరు కు ప్రస్తుతం వరదరాజులరెడ్డి, కొండారెడ్డి, సురేష్ నాయుడు, ప్రవీణ్ కుమార్ రెడ్డి మొత్తం నలుగురు ఎమ్మెల్యేలని, ఏదైనా పని ప్రారంభించే సమయంలో వారంతానైనా కనీసం చర్చించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, మన్నె సత్యం, జిలానీ, మునివంశీధర్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, అనిల్, నాయకులు పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవా రిసార్ట్లో జాబ్‌మేళా విజయవంతం!


పాలసముద్రం సూర్య వాస్తవం:
మండలంలో కృష్ణజిమ్మాపురం పంచాయతీ శనివారం రేవా రిసార్ట్ లో అమర రాజా బ్యాటరీలు సంస్థ జాబ్ మేళా కార్యక్రమం గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు చేతుల మీదుగా నిర్వహించి విజయవంతంగా పూర్తి అయ్యిందని.ఈ సందర్భంగా భీమనేని చిట్టిబాబు మాట్లాడుతూ చదువుకొని ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం టీడీపీ జాబ్ మేళా నిర్వహించామన్నారు.



ఊహించిన దానికంటే ఎక్కువగా మంది ఈ జాబ్ మేళాలో యువకులు పాల్గొన్నారని.ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని భీమనేని చిట్టిబాబు తెలిపారు .అమర రాజా బ్యాటరీ సంస్థ హెచ్ఆర్ రామ్మూర్తి రాయల్ , మ్యానుఫ్యాక్చరింగ్ హెడ్ ఈశ్వరరావు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 140 మంది యువకులు ఇంటర్వ్యూకు హాజరు అయ్యారని . ఇందులో 84 మందిని ఎంపిక చేశామని. నియోజకవర్గంలో ఎవరైనా నిరుద్యోగులు ఉంటే ప్రతి సోమవారం అమర రాజా బ్యాటరీ సంస్థ ఇంటర్వ్యూలు పెడుతుందని ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఉపయోగించుకోవలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి వాసు నాయుడు , మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, నియోజవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాదన్ , సీనియర్ నాయకులు బాబు నాయుడు, కుప్పరాజు , రవి నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, తంగరాజు , నాగరాజు, సాంబశివవ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

ప్రొద్దటూరు, (సూర్య వాస్తవం): మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు శనివారం రక్తదానం చేయించారు. స్థానిక ఎస్ఆర్ఆర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న తిరుపతయ్య



అనే వ్యక్తికి రక్తం తక్కువగా ఉండటంతో బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు అశోక్ కుమార్ చేత య రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అహమ్మద్ హుస్సన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణా లు అందిస్తాం

వీరబల్లి సూర్య వాస్తవం జులై 27 జీవనోపాదులకు బ్యాంకుల ద్వారా సబ్సీడీ రుణాలు అందిస్తామని ఏపియం ఖాదర్ వలి అన్నారు.మంగళవారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన మండల సమా%జజజ%ఖ్య కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సభ్యులు ఆసక్తి గల జీవనోపాదులకు 1లక్ష నుండి 5 లక్షల వరకు 35 శాతం సబ్సీడీ ఉంటుందన్నారు.యూనిట్ విలువను బట్టి రుణం వస్తుందని చెప్పారు.బాంక్ రుణాలు క్రమం తప్పక కట్టె సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ రాయితీ వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు కృష్ణయ్య, నాగేంద్ర,శుభద్రమ్మ,కుల్లాయప్ప, సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి గులాబ్ జాన్,కోశాధికారి వారాధమ్మ,అకౌంట్లు రాజు,మరియమ్మ,సభ్యులు పాల్గొన్నారు.



## ద్రవిడ మున్నేట్ర కజగం శఫీ యుద్దీన్. రయాన్ లకు టిప్పు సుల్తాన్ సామాజిక సేవా పురస్కారం

హిందూపురం(సూర్య వాస్తవం)

హిందూపురం పట్టణం లోని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ కార్యాలయంలో ముస్లిం మైనారిటీ డెవలప్ మెంట్ అధ్యక్షులు ఉబెదుల్లా హుసేన్ ఆధ్వర్యంలోఅఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్





ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్ష తన తమిళ నాడు చెన్నై కు చెందిన ద్రావిడ మున్నేట్ర కజగం శఫీయుద్దీన్.మరియు రయాన్ సామాజిక సేవకులకు తమిళ నాడు లో వారు చేసే సామాజిక సేవలకు గుర్తించి షహీద్ టిప్పు సుల్తాన్ సామాజిక సేవా పురస్కారం తో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో అహలే హదీస్ జమాత్ అధ్యక్షులు మౌలానా ఉస్మానెఘనీ సున్నీ జమాత్ అధ్యక్షులు దౌలా సాహెబ్ మౌలానా షాబుద్దీన్. కిసాన్ నాయకులు సోమశేఖర్ రెడ్డి. ఇబ్రహీం సాబ్. జైనబ్ నయాజ్ అమ్రాన్ , అల్తాఫ్ ,హాజీ నాసిర్ .తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కార్యకర్తను పరామర్శించిన సిఐటియు నాయకులు

కదిరి జులై 27 ( సూర్య వాస్తవం)

ఓబుల దేవర చెరువు మండలం వీరప్ప గారి పల్లికి చెందిన అంగన్వాడీ మినీ వర్కర్ నాగమణి టిడిపి నాయకుడి వేధింపులు తాల లేక ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. శనివారం కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో



చికిత్స పొందుతున్న అంగన్వాడి మినీ వర్కర్ నాగమణిని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్ నరసింహులు పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడిసి మండలం వీరప్ప గారి పల్లికి చెందిన అంగన్వాడి మినీ వర్కర్ నాగమణి నీ వేధించిన తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అంగన్వాడీ కార్యకర్తలను రాజకీయంగా వేధించడం, భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదన్నారు. ఐసిడిఎస్ అధికారులు కూడా అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగిపోయి అంగన్వాడీ కార్యకర్తలను వేధించడం సరైంది కాదన్నారు. ఇలాంటి వేధింపులు మానుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో అంగన్వాడి యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, భాగ్యమ్మ, సుజాత, మోక్ష, వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు జగన్మోహన్, బాబ్ జాన్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ విశ్రమించం


-ప్రకటనలతో చేతులు దులుపుకుంటామంటే సహించం...

-బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి అవినీతిని వెలికి తీయాల్సిందే..లి

-రెండేళ్ల క్రితం ఫ్రేమ్ ఆఫ్ చార్జెస్ పై నో యాక్షన్.. మరి దీనికి సమాధానం చెప్పరా..?

అనంతపురం టౌన్ , (సూర్య వాస్తవం):

బిసి సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ విశ్రమించే ప్రసక్తే లేదు. డిడి కుష్బూ కొఠారి తనపై వచ్చిన ఆరోపణలను కేవలం ప్రకటనల ద్వారా ఖండిస్తూ చేతులు దులుపుకుంటామంటే సహించమని ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సి.వి వినోద్ కుమార్, జనసేన భగత్ సింగ్ విద్యార్థి సంఘం సిద్దు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. బిసి సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి ఏ జిల్లాలో పనిచేసిన అక్కడ తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. ఇదే క్రమంలో డిడి పై ఫ్రేమ్ ఆఫ్ చార్జెస్ నేపథ్యంలో బ్యాక్వర్డ్ క్లాస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జిఓ ఆర్ టీ నంబర్ 94 ని 2022 జూన్ 9వ తేదీన విచారణ జరిగినప్పటికీ ఎందుకు యాక్షన్ తీసుకోలేదో సమాధానం చెప్పాలి. తనపై చార్జెస్ ఉన్నమాట వాస్తవమేనని స్వయంగా ప్రకటనలో అంగీకరించిన డిడి ఉన్నతాధికారులు చార్జెస్ ఎందుకు ఇచ్చారో చెప్పకపోవడం ఆమె దాటివేత ధోరణికి నిదర్శనం అన్నారు. వాల్మీకి, కనకదాసు జయంతోత్సవాల్లో జరిగిన అవినీతిని బహిర్గతం చేయాలని.. బిసి సంక్షేమ శాఖ ఉద్యోగులను వేధించడం మానాలని.. అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న డిడి కుష్బూ కొఠారిపై చర్యలు తీసుకొని.. బిసి సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని విద్యార్థి నేతలు పృథ్వి, వినోద్, సిద్ధూ హెచ్చరించారు.



## మిత్రుడి స్మారకార్థం.... వస్త్ర దాన కార్యక్రమం

– పలువురికి ఆదర్శంగా నిలిచిన గంగాధర్ మిత్రబృందం

పామిడి (సూర్య వాస్తవం):

పామిడి పట్టణంలో మృతి చెందిన చిన్ననాటి మిత్రుడు గంగాధర్ వర్ధంతి స్మారకార్థం మిత్రులు అందరూ కలిసి బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లప్ప మిత్రుడు గంగాధర్ గుర్తుచేసుకుంటూ స్నేహం యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ స్నేహమంటే అద్భుతమైన భావననీ దీనికి ఎల్లలు లేవు.. అంతకు మించిన ఆస్తీ లేదన్నారు. సరిహద్దుల్ని చెరిపేసి.. వికాసానికి బాట వేస్తూ.. ఎనలేని ధైర్యాన్ని నింపుతూ మిత్రులకు అండగా నీలుస్తుందన్నారు. ఎవరైనా మిత్రులు కష్టాల్లో ఉంటే స్నేహితులందరూ ఒక్కటే వారికి చేయూతనిచ్చి పైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. వారి మిత్రుడు గంగాధర్ ను గుర్తు చేసుకుంటూ ఆయన మరణం జీర్ణించుకోవడం చాలా కష్టమని తెలిపారు. మిత్రుడు గంగాధర్ పేరున రక్తదాన%శీ%, అన్నదానం, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం వంటివి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. వర్ధంతి సందర్భంగా 60 మందికి వస్త్ర దానం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ మిత్రులు రవి ,రాము, విజయ్, హుస్సేన్ వలి, వరప్రసాద్, మారుతి తదితరులు పాల్గొన్నారు



## నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చిన్నారి స్కందన్ కార్తికేయ పేరు నమోదు చేయడం గర్వకారణం

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, జులై 27: టౌన్ సూర్య వాస్తవం

నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చిన్నారి స్కందన్ కార్తికేయ పేరు నమోదు చేయడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. బిగుమ్మగట్ట మండలం గోనబావి గ్రామానికి చెందిన సచివాలయ ఉద్యోగి అయిన బి.శాంతి సన్నాఫ్ హేమంత్ కుమార్ కుమారుడు 4 నెలల 19 రోజుల చిన్నారి ఎస్.కె. స్కందన్ కార్తికేయ ఫ్లాష్ కార్డులను (వెజిటబుల్స్, కలర్స్, అనిమల్స్, ఫ్రూట్స్, బర్డ్స్, వెహికల్స్, షేప్స్, ఫ్రీడమ్ ఫైటర్స్, లాంటివి) గుర్తించడంలో అతి చిన్న వయస్సు చిన్నారిగా నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు నమోదు చేసింది. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో చిన్నారి స్కందన్ కార్తికేయతో కలిసి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ని కలిశారు. చిన్నారిని గుడ్ అంటూ జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారిని సాధారణ అబ్బాయిలా పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. భవిష్యత్తులో కూడా చిన్నారికి ప్రోత్సాహం అందించాలన్నారు. చిన్నారి తల్లితండ్రులు మాట్లాడుతూ 244 ఫ్లాష్ కార్డ్లను గుర్తించి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చిన్నారి స్కందన్ కార్తికేయ పేరు నమోదు చేశారన్నారు. ఈనెల 18వ తేదీన నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి సర్టిఫికేషన్ రావడం జరిగిందని తెలిపారు. తమ చిన్నారిని అభినందించడం పట్ల జిల్లా కలెక్టర్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెట్లను నాటడం పవిత్రమైన బాధ్యత

– : హరిత అనంత సాకారం దిశగా చెట్లను విస్తృతంగా నాటాలి

– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం టౌన్, (సూర్య వాస్తవం):

పవిత్రమైన బాధ్యతగా చెట్లను నాటడం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని రెండవ రోడ్ లో ఉన్న పొట్టి శ్రీరాములు నగర పాలకోన్నత పాఠశాలలో శనివారం ఏజీఎస్ ఫౌండేషన్ చేపట్టిన ఉచిత చెట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం మొదలైందని, జిల్లాలో విస్తృతంగా మొక్కల పెంపకం కార్యక్రమం మొదలు పెట్టామన్నారు. ఏజీఎస్ ఫౌండేషన్ తరపున అందించిన ఉచిత మొక్కలను విద్యార్థులంతా ఇంటికి తీసుకువెళ్లి చెట్లను నాటి జాగ్రత్తగా పెంచుకోవాలన్నారు. మొక్కలు నాటే ప్రక్రియను పవిత్రమైన పనిగా చేపట్టాలన్నారు. చెట్లను సరిగా నాటాలని, చెట్లు నాటడం వల్ల కలిగే మంచిని, ఏమేమి లాభాలు ఉన్నాయి అనేది విద్యార్థులకు తెలియజేయాలన్నారు. తల్లితోపాటు చెట్టు మీకు సేవ చేస్తుందని, చెట్లతో రిలేషన్షిప్ ఉంచుకోవాలన్నారు. హరిత అనంత సాకారం దిశగా చెట్లను విస్తృతంగా నాటాలని, ఎక్కడ అవసరం ఉందో అక్కడ చెట్లు నాటాలన్నారు. విద్యార్థులందరికీ మంచి ఆరోగ్యం, విద్య అందించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు చెట్లను పంపిణీ చేసి, చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ పివీఎస్ఎన్ మూర్తి, పాఠశాల హెచ్ఎం రమేష్ బాబు, ఏజీఎస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్



ప్రమీలమ్మ, ఆమె కుమారుడు డిస్కవర్ ఏటిపి అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో రోడ్డెక్కిన ఫాస్ట్ ఫుడ్ వ్యాపారం....

– నిద్రమత్తులో పోలీస్, సంబంధిత అధికారులు

పామిడి (సూర్య వాస్తవం):

పామిడి పట్టణంలో ఎక్కడిక్కడ ప్రధాన రోడ్ల వెంట వదలకుండా ఫాస్ట్ ఫుడ్ వ్యాపార%శీ% చేపట్టడం పరిపాటిగా మారింది. ఇంతేకాకుండా ఇష్టానుసారంగా రోడ్లను ఆక్రమించి తోపుడు బండ్లు పెట్టి మరి అడ్డదిడ్డంగా



ఫాస్ట్ ఫుడ్స్ కొట్టులతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. చిన్నచిన్న సందులు వదలకపోవడమే కాకుండా ఏకంగా పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న రోడ్డును ఆక్రమించడంతో అసలు పోలీసులు చూసి చూడనట్టు ఉన్నారని పామిడి పట్టణవాసులు వాపోతున్నారు. ఇష్ట రాజ్యాంగ ఫాస్ట్ ఫుడ్ యజమానులు వ్యవహరిస్తున్న తీరును అదుపు చేయాల్సిన పోలీసు వారే పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. అసలు ఫాస్ట్ ఫుడ్ వ్యాపారులు రోడ్లుపై వ్యాపారం నిర్వహిస్తుండటంతో ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందనీ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీఐ ఇట్టి వారిపై చర్యలు తీసుకొని రోడ్డుపై వ్యాపారం చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించడంతో వ్యాపారస్తులు వారి హద్దులో ఉండి వ్యాపారం నిర్వహించే వారని. ఇప్పుడు అడిగేవాడు లేక విచ్చలవిడిగా రోడ్లపై ఎక్కడబడితే అక్కడ నిబంధనలను తుంగలో తొక్కి వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ దగ్గర ఒక్కసారిగా గుంపులు గుంపులుగా జనలు ఉండడంతో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య తో పట్టణవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు.అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో వ్యాపారస్తులు ఇష్టరాజ్యంగా చెలరేగిపోతున్నారు. ఇప్పటికైనా పోలీసు, సంబంధిత అధికారులు వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని పావని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు

## అనంత జీజీహెచ్ లో అరుదైన శస్త్ర చికిత్స

అనంతపురం వైద్యం (సూర్యవాస్తవం)

అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం రంగచేడు గ్రామానికి చెందిన రంగప్ప భార్య నరసక్క ఐదేళ్ల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ అనేక ఆస్పత్రుల చుట్టూ తిరిగినా చికిత్సకు వైద్యులు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు అనంతపురం సర్వజనాస్పత్రిలో చేరిన బాధితురాలు. సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓలు డాక్టర్ గుజ్జల హేమలత, డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ రమణ నాయక్ పరీక్షించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఆపరేషన్ ముందు దాదాపు 5 ప్యాకెట్ల రక్తం ఎక్కించి ప్రొఫెసర్ రామస్వామి నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉజ్జనేస్వరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ నాయక్ బృందం కలిసి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు.ఆపరేషన్ అనంతరం దాదాపు 16 బాటిల్స్ రక్తం ఎక్కించి 15 రోజుల తర్వాత రోగిని ఇంటికి పంపారు. దాదాపు మూడు గంటల పాటు డాక్టర్ రామస్వామి. డాక్టర్ రమణ నాయక్ శ్రమించి ఐదు కేజీల గడ్డను తొలగించారు. మత్తుమందు డాక్టర్ హరికృష్ణ, పీజీలు డాక్టర్ రమ్య. డాక్టర్ విశాల్, డాక్టర్ అభిలాష్, స్టాఫ్ నర్స్ సునీత, ఓటి అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## జిల్లా జైలును సందర్శించిన సీనియర్ సివిల్ న్యాయమూర్తి జి శివప్రసాద్ యాదవ్

అనంతపురం (సూర్య వాస్తవం):

అనంతపురం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి జి. శివప్రసాద్ యాదవ్ శనివారము నాడు అనంతపురంలోని అబ్జర్వేషన్ హొామ్ ఫర్ బాయ్స్ని సందర్శించి సౌకర్యాలు మరియు వారి కేసు దశ గురించి చట్టంతో బాలల సంఘర్షణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా జైలు ఖైదీలతో మాట్లాడుతూ





జైలులో అందుతున్న సౌకర్యాలు, ఖైదీల ఆహారం, నివాసం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు మరియు ఖైదీలకు న్యాయ సేవల లభ్యత, అప్పీల్ హక్కు, అభ్యర్థన బేరసారాలు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ పనితీరు గురించి తెలియజేశారు. ఖైదీల ఆరోగ్య పరిస్థితులకు సంబంధించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అనంతపురం జిల్లా జైలు సూపరింటెండెంట్కు సూచించారు, అలాగే ఖైదీలకు మందులు అందించాలని, అవసరమైనప్పుడు ఖైదీలను అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ పొందిన ఖైదీలకు సర్టిఫికెట్లు జారీ చేశారు .ఈ కార్యక్రమంలో కె అనురాధ డిడిఎం నాబార్డ్ ,స్త్రీ శక్తి సంక్షేమ సంఘం కె మహేశ్వరి అధ్యక్షురాలు, సెంథిల్ గణేష్ కెనరా బ్యాంక్ మేనేజర్ మరియు విజయలక్ష్మి దర్శకుడు రూట్సెట్ పాల్గొన్నారు.

## జిల్లాలో సజావుగా ఇసుక పంపిణీ

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

రాయదుర్గం మండలంలోని జుంజురాంపల్లి గ్రామం వద్దనున్న ఇసుక స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాయదుర్గం (సూర్య వాస్తవం):

జిల్లాలో సజావుగా ఇసుక పంపిణీ చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం రాయదుర్గం మండలంలోని జుంజురాంపల్లి గ్రామం వద్దనున్న ఇసుక స్టాక్ పాయింట్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక పంపిణీకి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. జిల్లాలో ఉన్న ఒకే ఒక స్టాక్ యార్డు జుంజురాంపల్లి స్టాక్ యార్డు అని, ఇక్కడ దాదాపు 56 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిలువ చేసే అవకాశం ఉ



ఉండగా, ఇప్పటికి 40 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. ఉచిత ఇసుక కార్యక్రమం కింద ఇసుక రీచ్ నుంచి డిపో వరకు ఇసుకను తేవడం, లోడింగ్ చార్జీలు మరియు రాయల్టీ (సీనరేజ్) చార్జీలు మొత్తం కలిపి ఒక మెట్రిక్ టన్ను ఇసుక 195 రూపాయలకు అందిస్తున్నామన్నారు. ఇసుక పంపిణీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అందుబాటులో ఉందని, ఇంటర్ స్టేట్ అందుబాటులో ఉండదన్నారు. అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ కలిసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఇసుక సరఫరాకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా మైన్స్ అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇంటి నిర్మాణానికి ఇసుకను ఉపయోగించడం జరుగుతోందని, ఇక్కడి నుంచి కర్నూలు జిల్లాలోని పత్తికొండ, శ్రీ సత్య సాయి జిల్లాలోని అమరాపురం వారు ఇసుకను తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. జిల్లాలో స్టాక్ యార్డులను, కొత్తగా ప్రతిపాదనలు పంపించిన ఇసుక రీచ్ లను తనిఖీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇసుక స్టాక్ నమోదు చేసే రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ పాయింట్ నుంచి ఎక్కడెక్కడ వరకు ఇసుక సరఫరా చేస్తున్నారు, ఎంత బాడుగ వసూలు చేస్తున్నారు, ఇసుక నాణ్యతగా ఉందా, ప్రతిరోజు ఎన్ని లోడ్ లను పంపిస్తున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి నాగయ్య, సిఐ శ్రీనివాసులు, తహసీల్దార్ చిట్టిబాబు, మండల వ్యవసాయ అధికారి మహేంద్ర, పంచాయతీ సెక్రెటరీ అశోక్ కుమార్, విఆర్ఓ భీమప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైరుపడి వ్యక్తి మృతి

మడకశిర సూర్య వాస్తవం:

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం సమీపంలో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వ్యక్తిపై విద్యుత్ వైర్ తెగిపడి అతని మీద పడడంతో



అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సింది.

## ఏ పీ జె అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం

తులసి రెడ్డి.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్

వేంపల్లి.

మాజీ భారత రాష్ట్రపతి,భారత క్షిపణి పితామహుడు,భారత రత్న స్వర్గీయ ఏ పీ జె అబ్దుల్ కలాం జీవన విధానం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్



నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు.శనివారం వేంపల్లి లో కలాం గారి 9 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కలలు కనండి సాకారం చేసుకోండి అని కలాం గారు ఇచ్చిన అమర సందేశం యువతకు తారక మంత్రంగా పని చేసిందన్నారు. కలాం గారు నిత్య విద్యార్థి.అందుకే ఆయన జన్మదినమైన అక్టోబర్ 15 ను ఐక్యరాజ్యసమితి ప్రపంచ విద్యార్థి దినంగా ప్రకటించింది. స్వయం కృషి,స్వీయ ప్రతిభ తో ఒక సామాన్యుడు మాన్యుడు,అసామాన్యుడు కాగలడని,రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు పోగలడని,ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడనీ కలాం గారు నిరూపించారన్నారు. అందుకే ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం, లో కాంగ్రెస్ నేతలు శ్రీయుతులు ధృవ కుమార్ రెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం,రామకృష్ణ,బాబు, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, వేమా నాగరాజు,వేమయ్య,రవి,వినయ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ. వీ.ఆర్.కు కడప వన్ టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

కడప బ్యూరో సూర్యవాస్తవం




కడప నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 20వ తేదీన రాత్రి సమయంలో రాజీవ్ పార్క్ సమీపంలో వాహన తనిఖీ సమయంలో నవదీప్ అనే యువకుడు పై లాఠీతో కొట్టి న ఘటనలో కడప వన్ టౌన్ ఎస్ఐ మధుదన్ రెడ్డిని విఆర్ కు పంపుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తర్వులను జారీ చేశారు, ఎస్సై చేసిన దాడిని పరిగణనలోకి తీసుకొని పోలీస్ శాఖ తరపున క్రమశిక్షణ కింద ఈ చర్యలను ఎస్పీ తీసుకున్నారు.

## త్వరలో జిల్లాలో డీఎస్పీలు, సీఐల బదిలీలు

కడప బ్యూరో సూర్యవాస్తవం

కడప జిల్లాలో వివిధ ప్రదేశాల్లో డీఎస్పీలుగా, సీఐలుగా పనిచేస్తున్న వారిని




త్వరలో బదిలీ చేసేందుకు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరలో విడుదల చేస్తారని పోలీసు వర్గాల ద్వారా వచ్చిన విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే కడప డీఎస్పీతో పాటు పలువురు డీఎస్పీలు, సీఐలు మెడికల్ లీవ్ లో వెళ్లడం గమనార్హం. ఈ మేరకు తమకు అనువైన చోట పోస్టింగ్ లు పొందేందుకు అధికార పార్టీ నాయకుల చుట్టూ ఎస్సై, సీఐ, డిఎస్పీ స్థాయి పోలీసు అధికారులు ప్రదక్షణలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసు కుందాం

మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా

కడప బ్యూరో సూర్యవాస్తవం

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా పిలుపునిచ్చారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా మాట్లాడుతూ దేశానికి అణుబాంబు ఇచ్చిన ఘనత అబ్దుల్ కలాంకు దక్కుతుందని ఆయన కొనియాడారు. అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి శాస్త్రవేత్తగా భారతదేశానికి ఎన్నో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించి భారతదేశాన్ని ప్రపంచంలోనే శాస్త్రీయ రంగంలో భారతదేశానికి ఒక గుర్తింపు తెచ్చారన్నారు. భారతదేశం ఏపీజే అబ్దుల్ కలాంను ఒక మిస్సైల్ మెన్ గా అభినందించిందని తెలిపారు. భారతదేశాన్ని అను శక్తిగా పటిష్టం చేశారన్నారు 2002లో అప్పటి ఎన్డీఏ ప్రభు త్వంలో రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి దానికి ఒక దిక్సూచిగా ఉన్నారన్నారు. అప్పటి ప్రభుత్వంలో ఎన్డీఏ కన్వీనర్ గా ఉన్న చంద్రబాబు సూచనల మేరకు అప్పటి ప్రధాని వాజ్పాయి అబ్దుల్ కలాంను భారత రాష్ట్రపతిని చేశారన్నారు రాష్ట్రపతిగా ఉన్నా కూడా సాదాసీదాగా ఉండి విద్యార్థుల్లో విద్య, నైపుణ్యం, శాస్త్రీయ రంగాల్లో వారికి పెద్ద పీట వేసి ముందు తీసుకుని వెళ్లారన్నారు. ఇప్పటికి కూడా ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలను దేశంలోనే ప్రజలు పాటిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రపతి పదవి ముగిసిన తర్వాత కూడా దేశం కోసం యువత కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆహ్వాన కమిటీ సభ్యులు హసన్ భాష, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ గుంటూరు మాజీ వర్ఫ్ బోర్డు అధ్యక్షులు, మంగళగిరి టీడీపీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఒకటో తారీకున వందశాతం ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ జరగాలి

### ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి . సూర్య వాస్తవం

అన్నమయ్య జిల్లాలో ఒకటో తారీఖున వంద శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలని



జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పి డి డిఆర్డీఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు, ఎల్డీఎం, తదితర అధికారులతో ఆగస్టు 1 జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 2,22,313 మంది పింఛన్ లబ్ధిదారులకు 94 కోట్ల 34 లక్షల నగదును పంపిణీ చేయబడుతుందన్నారు. జూలై 31 వ తారీకు కల్లా నగదు మొత్తాన్ని బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకోవాలని, గత నెలలో ఏ సిబ్బందితో అయితే పింఛన్ల పంపిణీ చేయించారో వారిని మాత్రమే ఈ నెల కూడా ఉపయోగించుకోవాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, తదితర అధికారులను ఆదేశించారు. వాలంటీర్లని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉపయోగించరాదని ఈ సందర్భంగా తెలియజేశారు. గత నెలలో పింఛన్లను పొందిన లబ్ధిదారులందరికీ ఈ నెలలో కూడా పింఛను



అందజేయాలని, ఏ ఒక్కరిని మినహాయించకూడదన్నారు. అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు తప్ప మిగతా 99 శాతం పింఛన్ల పంపిణీ ఒకటో తారీకు నే జరగాలన్నారు. జిల్లా ఎల్డిఎం ఆంజనేయులును ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల మేనేజర్లతో టెలి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసుకొని ఎంపీడీవోలు మరియు ఇతర అధికారులకు జూలై 31 వ తారీకు కల్లా నగదు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్ టామ్ మరియు ఇతర మాధ్యమాల ద్వారా అందించి వారు ఇంటి వద్దనే ఉండేలా చూడాలన్నారు. ఒకటో తారీకు ఉదయం 6 గంటలకు పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ జరిగేటప్పుడు ప్రజలందరూ గుమి కూడకుండా చూడాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రులు లేదా ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొనేటప్పుడు ఏ ఇంటిలో అయితే పింఛను పంపిణీ జరుగుతుందో ఆ ఇంటి వారు మాత్రమే పింఛను పొందేలా చూడాలని, టెంటు వేసి ప్రజలందరినీ గుమి కూడేల చేయకూడదన్నారు. పింఛన్ల పంపిణీ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ను, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ, డి ఎల్ డి ఓ లక్ష్మీపతి, ఎల్ డి ఎం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన గొప్ప మేధావి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం

రాజంపేటలోని ప్రభుత్వ బాలికల కళాశాల నందు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది అనంతరం వారు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నేడు డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిదేశంలో అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత,మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా.. వారికివే మా ఘన నివాళులు.. వారి జీవితంలో వారు సంపాదించింది అంతా మొత్తం ప్రజలకే తన దత్తత తీసుకున్న గ్రామానికి ఖర్చుపెట్టిన గొప్ప మేధావి భారత దేశంలోనే కాక ప్రపంచం మొత్తం మీద ఉన్న అందరికీ ఆదర్శ వ్యక్తి అందరితో స్ఫూర్తి ప్రదాత కలలు కనండి కలల సహకారం కోసం కష్టపడండి అని చెప్పినటువంటి వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వారన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు రమణయ్య వీర ప్రసాద్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుగల ఆదినారాయణ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ బిజెపి రైల్వే అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బీజేపీ పార్లమెంట్ నాయకులు తోట



నగేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర అప్పులపై వాస్తవాలు చెప్పు జగన్ ..

### కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి

మైదుకూరు సూర్య వాస్తవం

రాష్ట్ర అప్పులపై వాస్తవాలు చెప్పు జగన్,కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఒక మాజీ ముఖ్యమంత్రి అయ్యి ఉండి ఒక వార్డు



మెంబర్ కి అంటే తక్కువ స్థాయిలో నిన్నటిదినం విలేకరుల సమావేశంలో మాట్లాడుతుంటే అధికారం కోల్పోయి ఇతని మానసిక పరిస్థితి ఏ విధంగా ఉందో అని ప్రజలు ఆలోచిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి నిన్నటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి 2014 చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటికీ రాష్ట్ర అప్పు ఒక లక్ష 18 వేల కోట్లు ఉందని విలేకరుల సమావేశంలో చెప్పినావు.చంద్రబాబు నాయుడు 2019లో అధికారం పోయేనాటికి నీవే నిన్నటి విలేకరుల సమావేశంలో రెండు లక్షల 770 వేల కోట్లు ఉందని నీవే చెప్పినావు అంటే 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం చేసిన అప్పు ₹1,50,000 కోట్ల రూపాయలని నీవే ఒప్పుకున్నావు కదా జగన్మోహన్ రెడ్డి .
2019 నుంచి 20204 నీవు అధికారం కోల్పోయే నాటికి నీవు చేసిన అప్పు ఏడు లక్షల కోట్లు అని రాష్ట్ర ఆర్థిక నివేదిక ప్రకారం తేలినది. నీకు ఐదేళ్ల అధికార పరిపాలనలో ఏడు లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్ర ప్రజల మీద విద్యుత్ చార్జీలు, చెత్త పన్ను, ఇంకా రకరకాల పన్నులు వేసి ప్రజల్ని పిండించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి తీసుకుపోయి నీవు అసెంబ్లీకి పోకుండా ప్రెస్మీట్లో పెట్టి డ్రామాలు ఆడుతూ ప్రభుత్వంపై అనవసర విమర్శలు మానుకోకపోతే నీ పైన ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి జగన్మోహన్ రెడ్డి అని చెప్పడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రాయచోటి సూర్య వాస్తవం

శిక్ష సప్తాహ్ లో ఆరవ రోజు స్థానిక మాసాపేట సుగవాశి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో కలిసి విద్యార్థినీ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. అన్నమయ్య జిల్లా



విద్యాశాఖ అధికారి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భూతాపం ఎడికేడు పెరుగుతూనే ఉన్నదని దీనిని తగ్గించకపోతే భవిష్యత్ తరాలు గీష్మతాపంతో అంతరించిపోతారని అన్నారు. ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశనించే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో ఎకోక్లబ్ లోని విద్యార్థులు పాఠశాల పరిసరాల శుభ్రత,నీటి యాజమాన్యం, విద్యుత్ వినియోగం వంటి వాటిలో చురుకుగా పాల్గొని భవిష్యత్తులో మంచి పౌరులుగా రూపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు



.కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులు జగదీశ్వరయ్య, మనోహర్ రెడ్డిలకు ప్రత్యేక అభివందనలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వంట ఏజెన్సీ అధ్యక్షులు గిరి పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ డివిజనల్ అధికారికి ఆంధ్రప్రదేశ్ రైతు ఏఐకేఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరు కేసీ కెనాల్ డివిజనల్ సీనియర్ అసిస్టెంట్ అన్సర్ భాష గారికి ఆంధ్రప్రదేశ్ రైతు ఏఐకేఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు డిమాండ్లను వివరిస్తూఎగువ రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం నీటిపారుదల ప్రాజెక్టుకు భారీ స్థాయిలో వరద జలాలు వస్తున్నాయి, ఇప్పటికే నీటిమట్టం 865 అడుగులు పైబడి రావడం జరిగిందని అధికారులు నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం మైదుకూరు



డివిజన్ లోని కేసీ కెనాల్ బెల్టుకు మాత్రమే నీళ్లు రాకపోవడం వల్ల పంటలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ సంవత్సరమైనా సకాలంలో నీళ్లు వదిలి రైతులు వరి పంట పండించుకునే విధంగా అధికారులు చర్య తీసుకోవాలి. కాలువలలో అక్కడక్కడ కంప చెట్లు, జమ్ము పెరిగిందని తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి.ముత్తులూరుపాడు సుల్లిస్ దగ్గర రోడ్డును కొంతమంది రైతులు జెసిబి పెట్టి పాడు చేయడం వలన రైతులు పొలాల దగ్గరకు రావడానికి పోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ రోడ్డును వెంటనే పునరుద్ధరించాలి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్యలు మాట్లాడుతూ మైదుకూరు కేసీ కెనాల్ డివిజన్ ఇంజనీర్ గాని, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీరు గాని అందుబాటులో లేకపోవడంతో డివిజనల్ సీనియర్ అసిస్టెంట్ అన్సర్ భాషా గారికి వినతి పత్రం అందజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలంలో నీటిమట్టం 865లు పైబడి ఉన్నందున కేసీ కెనాల్ కు నీటిని వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా కేసీ కెనాల్ పరిధిలోని చెరువులను నింపవలెనని, గత సంవత్సరం మీరు ఇవ్వకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ సంవత్సరమైనా సకాలంలో నీళ్లు వదిలి రైతులు నారుమల్లు పోసుకునే విధంగా అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, రైతు సంఘం నాయకులు మరియు రైతులు కొమ్మినేని చెన్నయ్య, జే చంద్ర ఓబుల రెడ్డి, కొమ్మినేని లక్ష్మయ్య, కంచం నారాయణ, బురుగోళ్ల సుధాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ శివశంకర్

కడప బ్యూరో సూర్యవాస్తవం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ అధికారులను ఆదేశించారు. అమరావతి నుండి నూతన ఇసుక పంపిణీ విధానంపై మైన్స్ మరియు జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ గంగాధర గౌడ్, ఇతర శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా మైన్స్ మరియు జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. రాష్ట్రంలోని మొత్తం 85 ఇసుక స్టాక్ యార్డ్ ల ద్వారా జులై 25 వ తేదీ వరకు 9.1 లక్షల మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా స్టాక్ యార్డుల వద్ద 34.5 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలనీ జిల్లా కలెక్టర్లకు కంప్లీట్ కంట్రోల్ వుండాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న ఇసుక రేట్స్ ను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. అలాగే భవిష్యత్తు అవసరాల కోసం ఇసుక పంపిణీకి యాక్షన్ ప్లాన్ చేసుకోవాలన్నారు. అలాగే రిజర్వాయర్ల వద్ద డిసిల్టేషన్ ద్వారా ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నూతన ఇసుక విధానంలో గత ప్రభుత్వంతో పోల్చుకుంటూ ప్రజల వద్ద నుండి ఫీడ్బ్యాక్లు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్ లు, జెసీలు, జిల్లా అధికారులతో సమీక్షించారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైన్స్ మరియు జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా సూచలన మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక విధానాన్ని చేయాలన్నారు. జిల్లాలో 11 స్టాక్ పాయింట్ల వద్ద వున్న 3,67,153 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 79631వేల టన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా స్టాక్ పాయింట్ల వద్ద 287,336 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అన్నారు. దీన్ని పంపిణీ చేయడానికి యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలన్నారు.



జిల్లాలో ఇప్పటివరకు డిసిల్టేషన్ ద్వారా కొండాపురం మండలంలోని పి అనంతపురం, ఏటూర్లలో రెండు పాయింట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇసుక రవాణాలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ప్రజలకు పారదర్శకంగా అందించాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద రవాణా చార్జీలు ఎక్కువగా ఉన్న వాటిని గుర్తించి రిపోర్ట్ చేయాలన్నారు. నూతన ఇసుక విధానం ప్రకారం నిర్దేశించిన నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, గ్రౌండ్ వాటర్ డిడి కే. సన్నన, గనులు భూగర్భ శాఖ ఆర్.ఐ విమల, డిటిసి మీరా ప్రసాద్, అడ్మిన్ డిపివో సయ్యద్ ఖాదర్ బాషా ప్రభాకర్ రెడ్డి, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి కౌలు రైతుకు కార్డు అందిస్తాం..!

– ఇంచార్జి తహసిల్దార్ అలీఖాన్

– వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి

దువ్వూరు, సూర్య వాస్తవం:

మండలంలోని 22 రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన అర్హత ఉన్న కౌలు రైతులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కౌలు కార్డు అందిస్తామని మండల ఇన్చార్జి తహసిల్దార్ అలీఖాన్, మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరు తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, విహెచ్ఎ, విఏఏ లకుకౌలు కార్డు జారీ చేయుటకు క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి, అలీ ఖాన్ లు మాట్లాడుతూ భూమిలేని కౌలు రైతులకు ప్రభుత్వ ఆదేశానుసారం కౌలుదార్లకు, కౌలు కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు,పంట నమోదు, పంటల బీమా,పంట నష్టపరిహారం, ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడం,కౌలు రైతులు కూడా ఉంటుందని వారు తెలిపారు.రెవెన్యూ , వ్యవసాయ సిబ్బంది సంయుక్తంగా కౌలు రైతులను గుర్తించి,కౌలు కార్డులు జారీ చేయాలని కోరారు. ఇంకా గ్రామాలలో కౌలు రైతులను గుర్తించి వెంటనే కౌలు కార్డులు అందజేయాలని వారు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్ ,గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వానికి జనసేనకు పెరిగిన ప్రజాదరణ

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్ .

రైల్వే కోడూరు సూర్య వాస్తవం.

రాష్ట్రంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన సభ్యత్వం క్రియాశీలక కార్యక్రమానికి ప్రజలు ప్రజాదరణ చూపిస్తున్నారని రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని జనసేన కార్యాలయం నందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాసనసభ్యులు అరవ శ్రీధర్‌హామీరో మారు ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఏ పార్టీ చేపట్టని సభ్యత్వ నమోదుకు జనాదరణతో ఎంతో దినదినాభివృద్ధి అభివృద్ధికి సభ్యత్వం పెరుగుతున్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో జూలై 18 నుండి 28 వరకు ఎంతో సుఖసంతోషంగా క్రియాశీలక సభ్యత నమోదుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా క్రియాశీలక సభ్యత్వానికి 500 రూపాయలు కడితే ఐదు లక్షలు ఇన్సూరెన్స్ తదితర లాభ దాయకమైనహోనరులు చేకూరుతాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అన్ని నియోజకవర్గాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ప్రజలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి, సర్పంచ్ కారుమంచి సంయుక్త, నాగేంద్ర, పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, వరి కూటి నాగరాజు, కొక్కంటి మహేష్, కొండేటి వెంకటరమణ,హా హెంకటరమణారెడ్డి, విజయకుమార్ ,మహేష్ రాజా తోపాటు పలువురు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు రాష్ట్ర ప్రచార సాంకేతిక కమిటీ సభ్యులుగా జీ.వి.ఎస్. నాగేంద్ర

దువ్వూరు, సూర్య వాస్తవం :



ఎస్ టి యు సాంకేతిక ప్రచార కమిటీ సభ్యులుగా దువ్వూరు మండలానికి చెందిన ఉపాధ్యాయులు జి.వి.ఎస్ నాగేంద్ర ను నియమించినట్లు నాగేంద్ర తెలిపారు. శనివారము దువ్వూరులో జీవీఎస్ నాగేంద్ర మాట్లాడుతూ తనను రాష్ట్ర ప్రచార సాంకేతిక కమిటీ సభ్యులుగా నియమించినందుకు ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. సాయి శ్రీనివాస్, ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రఘునాథరెడ్డి లకు, మరియు జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.తనపై నమ్మకంతో ఎస్టీయూ రాష్ట్ర అనుబంధ కమిటీలో సభ్యులుగా వేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని నాగేంద్ర తెలిపారు. రాష్ట్ర కమిటీలో నాగేంద్రకు పదవి రావడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల సభ్యులు ఆయనను అభినందించారు.

## 12 మంది విద్యార్థులకు నగదు బహుమతి

వీరబల్లి సూర్య వాస్తవం జూలై 22

మండలంలోని గ్రంధి వాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. రెడ్డివారిపల్లి పాఠశాల ల పూర్వపు ప్రధానోపాధ్యాయులు శ్రీ లింగంపల్లి రవీంద్ర బాబు గారిచే పదవ తరగతి 23-24 విద్యా సంవత్సరము నందు



స్కూల్ 1%ర్, 2అ,3తీ% సాధించినవిద్యార్థిని విద్యార్థులకు 3116,2116,1116 మరియు 500పైగా మార్కులు సాధించిన 12 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్తులు పోటీ తత్త్వముతో చదవాలన్నారు. ఈవిద్యా సంవత్సరానికి కూడా నగదు బహుమతి ప్రకటించారు.. తదనంతరం ప్రస్తుత గ్రందేవాండ్లపల్లి ప్రధానోపాధ్యాయులు చెంగా మల్లికార్జున గారు మరియు రెడ్డివారిపల్లి ప్రధానోపాధ్యాయులు మధుసూదనరాజు గారు,ఉపాధ్యాయ బృందం చే రవీంద్ర బాబు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. శిక్ష సప్తహ కార్యక్రమాంగా మోడల్ స్కూల్ కస్తూర్బా గురుకుల పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం పర్యావరణకు తోడ్పాటు అవుతుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అన్నారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి మాట్లాడుతూ మొక్కలు వలన ఆక్సిజన్ మంచి గాలి వస్తుందని దీంతో పచ్చదనం మానవాళి మనుగడకు ఎంతో తోడ్పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగయ్య విజయభారతి శ్రీనివాసులు మార్తమ్మ శ్వేత పి ఈ టి షర్మిల విద్యార్థుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# రాజకీయాలకతీతంగా రైతులందరూ ఏకం కావాలి

### కడప జిల్లాలో రైతు సేవా సమితిని బలోపేతం చేయాలి

మైదుకూరు సూర్య వాస్తవం



రాజకీయాలకతీతంగా రైతులు ఏకమైతేనే జిల్లాలో పెండింగ్ లో ఉన్నటువంటి సాగునీటి ప్రాజెక్టులు గాని, నూతన నీటీప్రాజెక్టులు గాని రైతులు సాధించుకోగలరని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అన్నారు. మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలం అన్నవరం గ్రామంలో రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో గాని, కేంద్రంలోగాని అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు ప్రజలందరికీ కష్ట నష్టాలకు , పకృతి వైపరీత్యాలను ఎదుర్కొని పంటలు పండించి ప్రజలందరికీ అన్నం పెట్టే రైతును ఆదుకోనేవారు ఏ ఒక్కరు కూడా లేరని రమణ అన్నారు. లక్షలు, లక్షలు ప్రభుత్వ జీతాలు పొందే ఉద్యోగస్తులు సంవత్సరానికి రెండు సంవత్సరాలకు ఒకసారి తమకు వచ్చే జితం కుటుంబ అవసరాలకు చాలడం లేదని ఉద్యోగస్తులు అందరు కూడా యూనియన్లకు, రాజకీయాలకతీతంగా ఏకమై పోరాడి సాధించుకుంటుంటే రైతులు పంట పండించేందుకు సేద్యం దగ్గర నుంచి, వ్యవసాయ కూలీ, విత్తనం, ఎరువులు, క్రిమి సంహారక మందులు వ్యాపారులు చెప్పిన రేటికేకొని పంట పండించే ప్రయత్నం చేసే పకృతి వైపరీత్యాల వల్ల ,కరువు కాటకాల వల్ల పంట పండక నష్టపోతే ఆదుకునేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రావడంలేదని, పంట పండిన తర్వాత గిట్టుబాటు ధరలు లేక రైతు నష్టపోతే ఆదుకునేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని ఇటువంటి పరిస్థితుల్లో కూడా రైతులు రాజకీయాలకతీతంగా రైతుల సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటానికి ముందుకు రాకపోతే రైతు కుటుంబాలకు భవిష్యత్తులో ఆత్మహత్యలచరణ్యమని కావున భవిష్యత్తులో రైతుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకతీతంగా రైతులను ఏకం కావాలని కడప జిల్లాలో రైతు సేవా సమితిని బలోపేతం చేయాలని రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో రమణతోపాటు రైతులు వెంకటసుబ్బారెడ్డి వెంకటేశ్వర్లు మాబు షరీఫ్ ,రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

### పర్యావరణహితం కోసం ఎకో క్లబ్బులు ఏర్పాటు, అమ్మ పేరుతో ఒక మొక్కకు అనూహ్య స్పందన, శిక్షాసప్తాహ వారోత్సవాలలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.

అన్నమయ్య సూర్య వాస్తవం

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం శిక్షాసప్తాహ




వారోత్సవాలలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ పర్యావరణం పై అవగాహనతో జీవించడానికి ఏర్పడ్డ మిషన్ లైఫ్ కోసం పాఠశాలలో నీరు, వ్యర్థాల నిర్వహణ,శక్తి ,భూమి, గాలి,ఆహారం వంటి ఆరు రకాల ఎకో క్లబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు." అమ్మ పేరుతో ఒక మొక్క" అనే నినాదంతో తమ తల్లులతో కలిసి విద్యార్థులు మొక్కలు నాటారన్నారు. స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలను, వృక్షాలను, తీగ జాతులను విద్యార్థులతో లెక్కింపజేసి వాటిని వచ్చే సంవత్సరానికి రెండింతలు చేస్తామంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. భూమండలంపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.




అందువలన విద్యార్థులతో మొక్కల చుట్టూ శుభ్రం చేపించి, పాదులు తీసి నీటిని పోయించడం జరిగిందన్నారు. మైదానంలో ఉన్న చెట్లకు వాడుక భాషలో ఉన్న పేరుతో పాటు వాటి శాస్త్రీయ నామాలను బోర్డుపై రాయించి సంబంధిత ప్రతి చెట్టుకు వేలాడదీయడం జరిగిందన్నారు. విభిన్న అకారాలలో ఉన్న పత్రాలను సేకరించి వాటికి రంగులు పూసి విద్యార్థులతో ప్రదర్శన చేయించడం జరిగిందన్నారు. అనంతరం ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన పాటలను విద్యార్థులతో పాడించడమే కాకుండా చెట్ల పరిరక్షణ పై కొన్ని నాటికలను కూడా వారితో వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శంకరయ్య, రెడ్డయ్య రెడ్డి విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలంటూ బాలికల తల్లిదండ్రుల ఆందోళన

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఆ చిన్నారులు ఎవరికి చెప్పాలి అని 40 రోజులుగా పాఠశాలకు వచ్చి 4,5 వ తరగతులు చదువుతున్న బాలికల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం,పిల్లల శరీరంపై ఎక్కడపడితే అక్కడ చేతులు




వేసి ఇబ్బందులు పెడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పడంతో పిల్లల తల్లిదండ్రులు శనివారం ఏకంగా పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. మండలంలోని చౌటపల్లి పంచాయతీలోని రవీంద్ర నగర్ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.అందులో వెంకటేశ్వర్లు అనే సహాయ ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యకరమైన మాటలు మాట్లాడుతూ పాఠశాలల పిల్లల శరీరాలపై చేతులు వేసి అభము శుభము తెలియని చిన్నారులని హింసిస్తున్నారని తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకున్నారని విషయం తెలుసుకుని ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాఠశాలకు డుమ్మా కొట్టారు.దీంతో వెంటనే ఎంఈఓ లు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్యలు హుటా హుటిన రవీంద్ర నగర్ ప్రాథమిక పాఠశాలలను చేరుకొని



విచారణ చేపట్టారు. అప్పటికే విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయుడు సెలవులో వెళ్ళినట్లు ఎంఈవోలు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులను విచారించగా జరిగిన సంఘటనను ఎంఈఓ లకు తెలిపారు. దీంతో ఎంఈఓ లు వెంకటసుబ్బయ్య చక్రే నాయక్ లు విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు విలేకరులకు తెలిపారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ నూతన క్రిమినల్ చట్టాలు దేశానికి ప్రమాదం

### - ఐలు రాష్ట్ర కోశాధికారి ఎస్.రమేష్ బాబు
### - కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త క్రిమినల్ చట్టాలు ప్రమాదకరంగా ఉన్నాయని అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఏ ఐ ఎల్ యు)



రాష్ట్ర కోశాధికారి న్యాయవాది ఎస్.రమేష్ బాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నూతన క్రిమినల్ చట్టాలపై 'ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్' (ఐలు), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం, ఎన్ జి ఓ హోమ్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐలు మదనపల్లి కమిటీ ఉపాధ్యక్షులు పివి.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో వలస పాలకులు తీసుకొచ్చిన చట్టాలు కొనసాగకూడదంటూ వాటి స్థానంలో కొత్త చట్టాలను కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. కొత్త నేర చట్టాల్లో గొప్పగా మార్పులు చేసిన దాఖలాలు లేవని తెలిపారు. పాత చట్టాలనే పేర్లు మార్చారని, నేడు తీసుకొచ్చిన నూతన నేర చట్టాల్లో కేవలం పది శాతం చట్టాలను మాత్రమే మార్పులు చేశారని వివరించారు. చట్టాలు మార్చినప్పుడు అవి ప్రజలకు మరింత స్వేచ్ఛ, భయాన్ని తొలగించేలా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాల్లో అటువంటి ఆనవాళ్లు కనిపించడం లేదని పేర్కొన్నారు. ప్రశ్నించే వారిని నోరెత్తకుండా కఠిన శిక్షలు విధించనున్నారని తెలిపారు. అధికారులకు, పోలీసు వ్యవస్థకు మరిన్ని అధికారాలు ఇచ్చేలా కొత్త నేర చట్టాలు ఉన్నాయని, వీటితో సామాన్య ప్రజలు హక్కులు కోల్పోతారని వివరించారు. కొత్త చట్టాలపై పౌర సమాజానికి, న్యాయవాదులకు లోతైన పరిశీలన అవసరమని చెప్పారు. బెయిల్ మంజూరులో మార్గదర్శకాలు, పోలీసు అధికారులను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్లుగా పరిగణించడం, జ్యుడిషియరీ అధికారాలు నియంత్రించేలా నూతన చట్టాలు ఉన్నాయన్నారు. కొత్త చట్టాల అమలు ద్వారా న్యాయవాదులకు పలు సవాళ్లు ఎదురుకానున్నాయని తెలిపారు. చట్టాలు రూపొందించే ప్రక్రియ సక్రమంగా జరగలేదని, శాస్త్రీయమైన చర్చ లేకుండా రూపొందించిన చట్టాల వల్ల పౌరసమాజానికి అనర్థం జరుగుతుందని భావించారు. ప్రమాదకరమైన అంశాలను తొలగించడానికి, సవరించడానికి ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. లేనిపక్షంలో భవిష్యత్తు రోజుల్లో ప్రజాస్వామ్య హక్కులను హరించటానికి, పాలకులకు ఈ చట్టాలు ఉపయోగపడతాయనే విషయాన్ని గుర్తించాలని వివరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కోశాధికారి టీ.హరిశర్మ, మదనపల్లి బార్ అసోసియేషన్ కార్యదర్శి బయ్యారెడ్డి, ఐలు జిల్లా నాయకులు కె.సోమశేఖర్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కన్వీనర్ యం.భాగ్యమ్మ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు షాజహాన్, శ్రీనివాసులు, మనోహర్, రమాదేవి, సుజాత, సీఐటీయూ నాయకులు గంగాదేవి, రాణి, నారాయణ, యువజన సంఘ నాయకులు ఆంజనేయులు, పోతబోలు రెడ్డెప్ప, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'ఏటీఎం' సొమ్ముతో ఉద్యోగి పరార్..

### రూ.2 కోట్లకు టోపీ.. గంటల వ్యవధిలో పట్టి వేత.. రాజమండ్రి పోలీసుల ఘనత.. గుండుతో రూటు మార్చిన నిందితుడు..

సూర్యవాస్తవం, రాజమహేంద్రవరం:-

ఏటీఎంలలో నింపాల్సిన డబ్బులతో ఓ ఉద్యోగి పరారయ్యాడు.. ఏకంగా రూ.2 కోట్ల 20 లక్షలకు పైగా క్యాష్‌తో కనబడకుండా పోయాడు.. అంతేకాదు..ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు గుండు గీయించుకున్నాడు.. కానీ, కేవలం 12 గంటలు కూడా గడవకముందే పోలీసులకు చిక్కాడు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రాజమండ్రి పోలీసులకు చిక్కిన ఘరానా దోపిడికి పాల్పడిన హీటాచీ క్యాష్ మేనేజ్ మెంట్ సంస్థ ఉద్యోగి వాసంశెట్టి అశోక్.. ఏటీఎంల్లో నింపాల్సిన రెండు కోట్ల 20 లక్షల 50 వేల




రూపాయలతో అశోక్ పరారయ్యాడు.. హెచ్‌డీఎఫ్‌సీ దానవాయిపేట బ్రాంచ్ నుండి డబ్బులు విత్ డ్రా చేసి బయట ఏటీఎం సెక్యూరిటీ కళ్లు గప్పి దోడ్డి దారిన పరారయ్యాడు అశోక్.. ఇక, హీటాచీ క్యాష్ మేనేజ్ మెంట్ సంస్థ యాజ మాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజమండ్రి వన్ టౌన్ పోలీసులు.. ఆరు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.. అయితే, నిందితుడు అశోక్ డబ్బులతో స్విఫ్ట్ కారులో ఉడాయిం చినట్లు సమాచారం సేకరించారు పోలీసులు. కారును అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేటలో వదిలి నిందితుడు పరారయ్యాడు. ఆపై స్వగ్రామం కపిలేశ్వరం మండలం మాచర్ల మెట్ట గ్రామంలోని తన ఇంట్లో ఉన్న అశోక్ ను తెల్ల వారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు తనను ఎవరూ గుర్తు పట్టకుండగా ఉండే విధంగా గుండు చేయించుకుని ఊళ్లో తిరిగాడని పోలీసులు తెలిపారు. మొత్తంగా ఘటన జరిగిన 12 గంటల లోపే ఘరానా దోపిడీ కేసును రాజమండ్రి పోలీసులు ఛేదించారు. దోపిడీ చేసిన రెండు కోట్ల 20 లక్షల 50 వేల రూపాయలతోపాటు, అందునిమిత్తం వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలిగించకండి

### సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించండి

పామిడి (సూర్య వాస్తవం)

పామిడి మండల ఇంచార్జ్ గుమ్మునురు ఈశ్వర్ శనివారం పామిడి పట్టణంలో పలు కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుని ఈ వో ఆర్డి. శశికళ ఎంపీడీవో శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తో కలిసి పామిడి పట్టణంలో ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగించకుండా డ్రైనేజీ మంచినీటి సమస్య విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరించాలి అధికారులకు సూచించారు అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ పామిడి పట్టణాన్ని ఎన్నికల సమయంలో అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పాము అందులో భాగంగానే ప్రజలు కూడా మమ్ములను నమ్మి ఓటు వేశారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచెస్తామనారు గతంలో పనిచేసిన చాలామంది అధికారులు తూతూ మంత్రంగా పనిచేశారు కూటమి ప్రభుత్వంలో అలాంటివి జరగవు అందరికీ సమానంగా పనిచేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రమేష్ బి మోహన్ కృష్ణ .టిటి రమణ .ఎదురూరు భాస్కర్ ముసలి రెడ్డి .మరియు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు








# అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం

**వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది.**

నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు
'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

# బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల

మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు




# యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా




యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.

## ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేయడంలో భయపడ్డా

### గెహ్రాయాన్ హీరో సిద్ధాంత్ వివరణ

దీపికా పదుకొణె, అనన్యా పాండే, సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గెహ్రాయాన్' 2022లో అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఇది విడుదలై విశేష ఆదరణ సొంతం చేసుకుంది. దీపికాపదుకొణెతో ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేయడంపై నటుడు సిద్ధాంత్ తాజాగా స్పందించారు. ఆ సమయంలో తాను భయాందోళనకు గురైనట్లు చెప్పారు. ఆ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నప్పుడు ఒత్తిడికి గురయ్యా. కంగారుపడ్డా. నిర్మాత కరణ్ జోహార్, మా నాన్న నా పరిస్థితిని అర్థం చేసుకున్నారు. ఆరోజు మా నాన్న చెప్పిన మాటలు నాకింకా గుర్తున్నాయి. గొప్ప దర్శకుడు, పేరుపొందిన నిర్మాణసంస్థ, స్టార్ క్యాస్ట్.. భారతదేశంలో ఉన్న చాలామంది యువ నటులు ఇలాంటి అవకాశం కోసమే ఎదురుచూస్తుంటారు. అవకాశం వచ్చినప్పుడు ఇలాంటి విషయాలను వాళ్లు ఎక్కువగా ఆలోచించరు. నువ్వు ఇంకా ఏం ఆలోచిస్తున్నావు? ఇది నీ వృత్తిలో భాగమే. ఎక్కువగా ఆలోచించి చింతించకు అన్నారు. కరణ్ సైతం ఇదేవిధంగా ధైర్యం చెప్పారు. వాళ్ల మాటలతో ఆయా సన్నివేశాల్లో యాక్ట్ చేశా. సినిమా విడుదలయ్యాక తల్లిదండ్రులతో కలిసి థియేటర్‌కు వెళ్లా. ఇంట్లో వాళ్లకు దూరంగా ఓమూల నిల్చొని సినిమా చూశా' అని చెప్పారు. రణ్‌వీర్‌సింగ్‌తో వివాహమైన అనంతరం ఆమె నటించిన పూర్తిస్థాయి రొమాంటిక్ కథా చిత్రం 'గెహ్రాయాన్'. షకున్ బత్రా దర్శకత్వం వహించారు. పెళ్లయిన తర్వాత ఇలాంటి చిత్రంలో నటించడంపై దీపిక విమర్శలు ఎదుర్కొన్నారు.





# కర్ణాటక ప్రీమియర్ లీగ్‌లో రాహుల్ ద్రవిడ్ కుమారుడు

భారత దిగ్గజ ఆటగాడు రాహుల్ ద్రవిడ్ కుమారుడు సమిత్ ద్రవిడ్ కూడా తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తున్నాడు. క్రికెటర్ గా మారేందుకు వేగంగా అడుగులు వేస్తున్నాడు. తాజాగా సుమిత్ కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న మహారాజా ట్రోఫీ టీ20 లీగ్‌లోకి అడుగు పెట్టాడు. బెంగళూరులో జరిగిన వేలంలో మైసూర్ వారియర్స్ ఫ్రాంచైజీ సమిత్‌ను కొనుగోలు చేసింది. ఆల్ రౌండర్ అయిన 18 ఏళ్ల సమిత్ ద్రవిడ్ గతంలో కర్ణాటక %ఖ%-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2023-24 కూచ్ బెహార్ ట్రోఫీని గెలుచుకున్న కర్ణాటక జూనియర్ జట్టులో కూడా సమిత్ ద్రవిడ్ కూడా సభ్యుడు. కాగా మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ వేలంలో తన పేరును నమోదు చేసుకున్న రాహుల్ ద్రవిడ్ కుమారుడిని తొలిసారిగా మైసూర్ వారియర్స్ ఫ్రాంచైజీ రూ.50,000కు కొనుగోలు చేసింది. ఇచ్చి కొన్నారు. దీని ప్రకారం ఈసారి మహారాజా ట్రోఫీ టీ20 లీగ్‌లో కరుణ్ నాయర్ మైసూర్ వారియర్స్ జట్టుకు సమిత్ ద్రవిడ్ ప్రాతినిధ్యం వహిస్తాడు. మైసూర్ వారియర్స్ జట్టు: కరుణ్ నాయర్ (కెప్టెన్), కార్తీక్ సిఎ, మనోజ్ భాండాగే, కార్తీక్ ఎస్‌యు, జగదీష్ సుచిత్, కృష్ణప్ప గౌతమ్, విద్యాధర్ పాటిల్, వెంకటేష్ ఎం, హర్షిల్ ధర్మాని, గౌతమ్ మిశ్రా, ధనుష్ గౌడ, సమిత్ ద్రవిడ్, దీపక్ దేవాడిగ, సుమిత్ కుమార్, స్మయన్ శ్రీవాస్తవ, జాస్పర్ %జుజీ%, పర్షిద్ కృష్ణ, మహ్మద్ సర్ఫరాజ్ అష్రఫ్. మహారాజా ట్రోఫీ 2024 సెప్టెంబర్ 15 నుండి ప్రారంభమవుతుంది. అక్టోబర్ 1 వరకు కొనసాగుతుంది. ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ వేలంలో వికెట్ కీపర్ బ్యాటర్ ఎల్ఆర్ చేతన్ ఈసారి ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. గత సీజన్‌లో గుల్బర్గా మిస్టిక్స్‌కు ప్రాతినిధ్యం వహించిన చేతన్ ఈసారి రూ.8.2 లక్షలు పలికాడు. బెంగళూరు బ్లాస్టర్స్ జట్టు ఇతనిని కొనుగోలు చేసింది. లెగ్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్‌ను కూడా మంగళూరు డ్రాగన్స్ ఫ్రాంచైజీ రూ.7.6 లక్షలకు సొంతం చేసుకుంది.





# ఫైనల్‌కు స్టార్ షూటర్ మను భాకర్

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు శుభవార్త వెలువడింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత స్టార్ షూటర్ మను భాకర్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు.. ఈ ఈవెంట్‌లో భారత పురుషుల ఆటగాళ్లు క్వాలిఫయర్‌లకు మించి పురోగతి సాధించలేదు. మను అద్భుత ప్రదర్శన చేసి లక్ష్యాన్ని కచ్చితంగా ఛేధించింది. బంగారు పతకాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. టాప్ 8లో ఉన్న షూటర్ మను భాకర్ ఫైనల్ రౌండ్‌లో చోటు దక్కించుకుంది. మను మొత్తం 580 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు చేరుకుంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత స్టార్ షూటర్ మను భాకర్ అద్భుతంగా ఆరంభించి మొదటి మూడు సిరీస్‌ల తర్వాత రెండో స్థానంలో కొనసాగింది. మరో భారత షూటర్ రిదిమా సాంగ్వాన్ 24వ స్థానానికి పడిపోయింది. నాలుగో సిరీస్ తర్వాత మను మూడో స్థానానికి చేరుకుంది.





# ఇంజిన్ మారిందంతే..

**టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుంది!**

భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుయార్ యాదవ్ తొలిసారి ప్రెస్ మీట్‌లో మాట్లాడాడు. మీడియాతో మాట్లాడిన సూర్య టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై ప్రశంసల జల్లు కురిపించాడు. తనకు ఇష్టమైన కెప్టెన్ రోహిత్ అని.. ఆటగాడిగా, కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపాడు. కెప్టెన్సీ మార్పు గురించి మాట్లాడుతూ కేవలం ఇంజిన్ మాత్రమే మారిందని, టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుందని సూర్య తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను కాదని.. సూర్యకుమార్ యాదవ్‌ను టీ20 కెప్టెన్‌గా నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎంపిక చేశాడు. శ్రీలంక పర్యటనలో సూర్య పగ్గాలు చేపడుతున్నాడు. మీడియా సమావేశంలో సూర్యకుమార్ మాట్లాడుతూ%ౌ % '2014 నుంచి రోహిత్ శర్మతో కలిసి ఆడుతున్నా. ఇద్దరం కలిసి దాదాపుగా 10 ఏళ్లు ఆడాం. రోహిత్ నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా. కెప్టెన్ అంటే ఎలా ఉండాలని హిట్‌మ్యాన్ సారథ్యం చూసే నేర్చుకున్నా' అని చెప్పాడు. 'రోహిత్ శర్మ గొప్ప నాయకుడు. అతడి లాంటి కెప్టెన్‌ను ఇప్పటివరకు చూడలేదు. హిట్‌మ్యాన్ ఎంతో మంది ఆటగాళ్లకు ఆదర్శం. జట్టులో పెద్దగా ఏ మార్పు లేదు. కెప్టెన్సీలో మాత్రమే మార్పు వచ్చింది. ప్రస్తుతం ఇంజిన్ మాత్రమే మారింది, టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుంది. భారత జట్టు విజయాల కోసం అన్ని విధాలుగా ప్రయత్నిస్తాను' అని సూర్యకుమార్ యాదవ్ చెప్పాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, తనకు మధ్య ఉన్న అనుబంధం చాలా స్పెషల్ అని చెప్పాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున ఈ ఇద్దరు ఆడిన విషయం తెలిసిందే.



# పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం

క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్నపారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం (జులై 26) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి ఆకట్టుకుందీ బ్యాడ్మింటన్ క్వీన్. అలాగే భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. 'తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్((!!!)తో దారుణంగా ఈ దుస్తులు దారుణంగా ఉన్నాయి. ఇందుకోసం ఇంటర్న్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యార్. అయితే తన వ్యాఖ్యలు ఈ డిజైనర్ దుస్తులను ధరించిన క్రీడాకారిణి పట్ల అగౌరవం కాదని కూడా ఆమె వివరణ ఇచ్చారు. కాగా ఒలింపిక్ ప్రారంభ వేడుకల కోసం ప్రఖ్యాత డిజైనర్ తరుణ్ తహిలియాని భారతీయ అథ్లెట్ల కోసం దుస్తులను రూపొందించారు. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ , ఆకుపచ్చ నక్షీ వర్క్‌తో అలంకరించబడిన బూండీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై 'ఇండియా' ఇన్ స్క్రిప్ట్, ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయ. నాసిరకం దుస్తులు అంటగట్టారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.



# తొలి బంగారు పతకం కొట్టేసిన డ్రాగన్

పారిస్ ఒలింపిక్స్‌లో తొలి బంగారు పతకం చైనా ఖాతాలోకి చేరింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో చైనా 16-12తో దక్షిణ కొరియాను ఓడించింది. హువాంగ్ యుటింగ్, షెంగ్ లిహావో ఈ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. యుటింగ్‌కు 19 ఏళ్లు కాగా షెంగ్‌కు 17 ఏళ్లు మాత్రమే. క్వాలిఫికేషన్ రౌండ్‌లోనూ చైనా జోడీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో ఈ జంట ప్రపంచ ఛాంపియన్‌గా కూడా నిలిచింది. దక్షిణ కొరియాకు చెందిన కెయుమ్ జిహియోన్, హజున్ పార్క్ రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఒలింపిక్స్‌లో హువాంగ్ యుటింగ్‌కు ఇది రెండో పతకం. 16 సంవత్సరాల వయస్సులో, అతను పారిస్ ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. 17 సంవత్సరాల వయస్సులో, షెంగ్ లిహావో దాదాపు అన్ని ఈవెంట్లలో బంగారు పతకాలను గెలుచుకున్నాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించాడు. దీంతోపాటు గతేడాది ఆసియా క్రీడల్లో మూడు బంగారు పతకాలు సాధించాడు. కజకిస్థాన్ జోడీ అలెగ్జాండ్రా లే, ఇస్లాం సత్పయేవ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. కాంస్య పతక పోరులో ఈ జోడీ జర్మనీ సవాల్‌ను ఎదుర్కొంది. ఈ మ్యాచ్‌కు అలెగ్జాండ్రా లే మరియు ఇస్లాం సత్పాయెవ్ 630.8 స్కోరుతో అర్హత సాధించారు. కాంస్య పతక పోరు ఏకపక్షంగా సాగింది. జర్మనీ జోడీ అన్నా జాన్సెన్ మరియు మాక్సిమిలియన్ ఉల్బ్రిచ్ట్ 17-5తో ఓడిపోయారు. ఈ విధంగా, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మూడు పతకాలు ఆసియా దేశానికి చేరుకున్నాయి.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).

# రాజయోగ సాధనతో సంతోషమయ జీవన విధానం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక విజయనగరం వీధిలోని ఓం శాంతి భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ స్నేహ మిలినం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హబ్లీ నుండి విచ్చేసిన మోటివేషనల్ స్పీకర్, బ్రైన్ మేనేజ్మెంట్ రాజయోగ ట్రైనర్ రాజయోగి విజయ్, ఓంశాంతి భవన నిర్వాహకురాలు బికె శాంత రాజయోగ సాధనతో సంతోషమయ జీవన విధానం కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్య వ్యవహారంలో భౌతిక సాధనాలకే పరిమితమైన మనిషి నానాటికి ఆనందం, సంతోషాన్ని కోల్పోతున్నారని, సమాజంలో పెరుగుతున్న పోటీని అధిగమించే ప్రయత్నంలో పలురకాల మనో రుగ్మతలు, టెన్షన్, డిప్రెషన్ లకు గురవుతూ మానసిక ప్రశాంతతకు పూర్తిగా దూరం అవుతున్నారని అన్నారు. రాజయోగం భారతీయ ప్రాచీన యోగా విద్య అని, గృహస్థ ధర్మానికి చెందిన ఈ రాజయోగం జాతి, కుల, మత, వర్గ భేదాలకు భిన్నమైనదని, ఈ రాజయోగాన్ని అనుసరిస్తూ ఆచరించడం వల్ల ఈ అనారోగ్యాలు కుటుంబ విలువలు, బాంధవ్యాలు బలపడతాయని, స్వీయ క్రమశిక్షణ మెరుగుపడుతుందని వివరించారు. మానవహితానికి, మనోవికాసానికి రాజయోగ సాధనం ఓ అద్వితీయమైన దివ్యఔషధం అని, రాజయోగ సాధనలో మనిషిలోని కామ, క్రోధ,లోభ, మోహం అనే అహంకారాలనే పంచవికారాలు తొలగి, నిద్రలేమి సమస్యలు పలు మానసిక ఒత్తుడుల నుండి పూర్తిగా ఉపశమనం లభిస్తుందన్నారు. రాజయోగం మానవునికి సంయమనం భోదిస్తుందని, ఆచరణలో తులనాత్మకతను ఇస్తుందన్నారు. మనో నిశ్చలంతో భగవంతుని ధ్యానించడం వల్ల మనిషి వ్యవహారంలో సరళత, సంసారాలలో సరళత, మాటలో మధురత, నిద్రలో నిశ్చింతత సాధించవచ్చునన్నారు. అనంతరం జిజ్ఞాసువులకు రాజయోగం సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీలు పాల్గొన్నారు.

# తహసీల్దారు ఉమారాణికి సన్మానం



బదిలీల్లో భాగంగా నంద్యాల జిల్లా నుంచి దువ్వూరు మండలానికి తహసీల్దార్ ఉమారాణి వచ్చారు. అయితే తిరిగి యథాస్థానాకు వెల్లాని ఉత్తర్వులు రావడంతో శుక్రవారం నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ క్రమంలో శనివారం దంపతులను శాలువకప్పి, పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ అలీ ఖాన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, వీఆర్ ఓలు, సచివాలయ సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం మండల ఇన్చార్జి తహసీల్దార్ గా డీటీగా ఉన్న అలీఖాన్ బాధ్యతలు చేపట్టారు.

**దువ్వూరు, సూర్య వాస్తవం :** తహసీల్దార్ ఉమారాణిని రెవెన్యూ అధికారులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన





## ఘనంగా పీర్ల పండుగ

**అనంతపురం (సూర్య వాస్తవం):** అనంతపురం నగరంలోని స్థానిక రంగస్వామి నగర్ లో కొలువైన బార ఇమామ్, ఇమామ్ ఖాసిం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మొహర్రం పాండు గా కుల మతాలు కు అతీతంగా చేసుకుపడం చాలా సంతోషం కరం అని తెలిపారు. అనంతపురం ప్రజల ప్రజల సుఖ శాంతులతో ఉండాలి అని ప్రత్యేక పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# గుండెపోటుకు సీపీఆర్‌తో తక్షణ రక్షణ

### -ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత



**అనంతపురం వైద్యం (సూర్యవాస్తవం):** మానవుల పాలిట ప్రాణాంతకంగా మారిన గుండెపోటుకు సీపీఆర్ విధానంతో చెక్ పెట్టి, ప్రాణాపాయం నుంచి తక్షణ రక్షణ లభిస్తుందని అనంతపురం సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత అన్నారు.ప్రతి పౌరుడు దేశ రక్షకుడు నినాదంతో ఈ నెల 21 నుంచి 28 వరకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ సీపీఆర్ వీక్ లో భాగంగా దేశ వ్యాప్తంగా సీపీఆర్ ఆవశ్యకతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అనంతపురంలోని సర్వజనాస్పత్రిలో శనివారం సీపీఆర్ విధానంపై సదస్సు నిర్వహించారు. గుండెపోటుకు గురైన వ్యక్తికి వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి ఎలా రక్షించవచ్చో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత మాట్లాడుతూ... షిల్లాంగ్ లోని ఎంఐఎంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతుండగా హఠాత్తుగా గుండెపోటుకు గురి కాగా, అక్కడున్న వారు సీపీఆర్ చేయకపోవడంతో కలాం క్షణాల్లో ప్రాణాలు కోల్పోయారని ఆమె గుర్తు చేశారు. ఆ విధంగా దేశం గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజు అక్కడున్న వారికి సీపీఆర్ పై అవగాహన లేకపోవడమే ఆ ఘటనకు కారణంగా పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై కనీస అవగాహన పెంచుకుంటే ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉపయోగపడుతుందని సూచించారు. మారిన ఆహారపు అలవాట్లతో గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోందని సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి జబ్బులు లేని వారు కూడా గుండెపోటుకు గురి అవుతున్నారని తెలిపారు. అందులో చిన్న పిల్లలు మొదలు ముసలోళ్ల వరకు అన్ని వయస్సుల వారు ఉండడం దారుణమన్నారు. ఈ పరిస్థితులను అధిగమించాలంటే సీపీఆర్ పై అవగాహన పెంచుకొని అవసరమైన అత్యవసర సమయాల్లో వాటిని అనుసరించాలని కోరారు. అప్పుడే కొంతమంది ప్రాణాలైనా కాపాడగలమని ఆర్.ఎం.ఓ డాక్టర్ పద్మజ పేర్కొన్నారు. ఎనస్థీషియా ప్రొఫెసర్ నవీన్ కుమార్, ఎమర్జెన్సీ మెడికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నూరుల్లా ఖాన్, డాక్టర్ సునీత, హౌస్ సర్జన్లు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియన్లు, సెక్యూరిటీ సిబ్బంది, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.






# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

### - టిడిపి నేత గుమ్మనూరు ఈశ్వర్

**గుంతకల్లు ప్రతినిధి (సూర్య వాస్తవం) :** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గంలో పామిడి పట్టణంలో ఉన్న షాదీ ఖానా నందు శనివారం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ఈసందర్బంగా ఇన్చార్జి ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముస్లింలు తమకు స్మశాన వాటిక కోసం 2ఎకరాల స్థలం కేటాయించాలన్నారు. కచ్చితంగా చెప్పిన మాట ప్రకారం రెండు ఎకరాల స్థలం కేటాయింకు చర్యలు తీసుకుంటాని ముస్లింలకు అండగా నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ ముస్లిం మైనార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య శిబిరంలో 300 మందికి చికిత్స



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం మరియు వరల్డ్ హెల్త్ డెవలప్మెంట్ అండ్ హ్యూమన్ రైట్స్ ఫోరమ్ కర్నాటక వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రామేశ్వరం రోడ్డులోని చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో డాక్టర్ సాదిక్ బాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య చికిత్సా శిబిరంలో తొలి రోజు శనివారం దాదాపు 300 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. హీలర్స్ సాదిక్ భాషతో పాటు నసీరుద్దీన్, అప్ప, ముసద్దిక్ పాషా, సుబాన్, సుబ్రమణ్యం ఆచారి, కరిమూన్, తదితరులు పాల్గొని చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండపం సభ్యులు బండారు రఘు రామయ్య, రచయిత జింకా సుబ్రమణ్యం, స్వచ్ఛంద సంస్థల నాయకులు బైసాని సత్యనారాయణ, ఆయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎవరిపై ఫిర్యాదు చేయలేదు

### -టీడీపీ నాయకులు కాడే చెంచయ్య నాయుడు

**సిద్దవటం సూర్యవాస్తవం:** రాజంపేట టీడీపీ ఇంచార్జ్ విషయంలో తాను ఎవ్వరిపై ఫిర్యాదు చేయలేదని టీడీపీ నాయకులు కాడే చెంచయ్య నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం టీడీపీ నాయకులు తహసీల్దార్‌కు వినతి ఇచ్చిన సందర్భంలో తాను అక్కడ లేనని ఆయన తెలిపారు.

# కడప జిల్లాలో ఉక్కుపరిశ్రమ నిర్మించి నిరుద్యోగ నిర్మూలన చేయాలి




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** కడప జిల్లాలో ఉక్కుపరిశ్రమ నిర్మించి, నిరుద్యోగ నిర్మూలన చేయాలని పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ప్రొద్దుటూరు మండల తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డికి, డిప్యూటీ తహసీల్దార్ వెంకట సాయినాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓ.నాగేంద్రబాబు, పిఆర్ఎస్ వైఎఫ్ ప్రొద్దుటూరు పట్టణ పిఆర్ఎస్ వైఎఫ్ నాయకులు బాషా, నరేంద్ర, తారాక్, అబ్దుల్లా, రాజేష్, జయంత్ పాల్గొన్నారు.

# రాయదుర్గం మార్కెట్ యార్డ్‌ని తనిఖీ చేసిన కలెక్టర్



**రాయదుర్గం సూర్య వాస్తవం:**రాయదుర్గం మార్కెట్ యార్డ్ ని శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లో చేపడుతున్న కార్యకలాపాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఏఏ మార్కెట్ యార్డ్ లు యాక్టివ్ గా పని చేస్తున్నాయి, చెక్ పోస్టులలో మార్కెట్ ఫీజులు వసూలు చేస్తున్నారా, తదితర వివరాలను మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మార్కెట్ యార్డ్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ చౌదరి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ శ్రీనివాసులు, సిఐ శ్రీనివాసులు, తహసిల్దార్ చిట్టిబాబు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.


# గ్రంథాలయానికి గేట్ పరీక్ష పుస్తకాల వితరణ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలోని వై.యస్.ఆర్ కళాశాల గ్రంధాలయానికి గేట్ పరీక్ష పుస్తకాలను శనివారం వితరణగా అందజేశారు. వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆఫ్ యోగి వేమన యూనివర్శిటీ ప్రొద్దుటూరు కళాశాల గ్రంధాలయానికి శనివారం గోపవరం పంచాయతి శ్రీనివాసపురం నివాసి బొల్లవరం వెంకటేశ్వర రెడ్డి బిటెక్ ఆసియ బ్రాంచ్ కు సుమారు 10000 విలువ చేసే గేట్ పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు ఆధ్వర్యంలో గ్రంథాలయమునకు అందచేశారు. ఈ పుస్తకాలను గ్రంథాలయ బాధ్యులు శివారెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి మంచి ప్రామాణికమైనటువంటి పుస్తకాలు అందిచుట ద్వారా విద్యార్థులు ఉన్నతమైన స్థానాన్ని పొందుతారని తెలియచేసారు. ఇది విధముగా అన్ని విభాగాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడిన తర్వాత విద్యానభ్యసించిన కళాశాలకు ఎంతోకొంత తమనంతు సహాయం అందించాలని అప్పుడే కళాశాల పురోగతి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మిగతా వారి వారి డిపార్ట్మెంట్ అభివృద్ధిలో పూర్వవిద్యార్థులను మమేకం చేయించి కళాశాల అభివృద్ధికి పాలు పాడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.


# పోలీసుల అదుపులో మున్సిపల్ వైస్ చైర్మన్

### - మరి కొంతమంది కోసం గాలిస్తున్న పోలీసులు
### - అజ్ఞాతంలో మాజీ ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లామ్



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ దస్త్రాల ఘటన కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. మదనపల్లె మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకటాచలపతి ఇంట్లో సోదాలు చేపట్టిన అధికారులు పలుకీలక రికార్డులను స్వాధీనం చేసుకు న్నారు. అనంతరం శనివారం తెల్లవారుజాము 2గంటల ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇతను మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డికి ముఖ్యఅనుచరుడు కావడం గమనార్హం. ఇప్పటికే పూర్వపు ఆర్డీఓ లు మురళి, హరిప్రసాద్ లను దస్త్రాల దహన ఘటనలో ముఖ్య భూమిక పోషించాడన్న అనుమానం ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజను పోలీసులు తమ అదుపులో పెట్టుకుని విచారిస్తున్న సంగతి తెలిసిందే. అనంతరం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న పలువురు తహసీల్దారులు, డిప్యూటీ తహసీల్దారులు, ఆర్ఐలు, వీఆర్వోలు, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బందిని జిల్లా రెవెన్యూ ఆఫీసర్ సత్య నారాయణ ఆధ్వర్యంలోని దర్యాప్తు బృందాలు విచారించాయి. మదనపల్లె రెవెన్యూ డివిజన్ లోని 11మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లోనూ సోదాలు చేపట్టి, అన్ని రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మదనపల్లె రిజిస్టర్ కార్యాలయంలోనూ ఐజి అధికారి సరోజ రికార్డులను తనిఖీ చేశారు. ఇదిలా ఉండగా మూడు రోజులుగా భూ బాధితులు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి విచ్చి తమ భూములను వైకాపా నేతల దౌర్జన్యాల వల్ల కోల్పోయామని వందలకొద్దీ అర్జీలను ఇస్తున్నారు. ఇందులో ఎక్కువగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు చేసిన కుంభకోణాలు ఉండడంతో ఆ దిశగా దర్యాప్తు అధికారులు ముందుకు కొనసాగుతున్నారు. దౌర్జన్యాలు, కబ్జాల వల్ల భూములు కోల్పోయామని వచ్చిన అర్జీలే ఎక్కువున్నాయని రెవెన్యూ ఛీఫ్ సిసోడియా సైతం స్పష్టం చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడు అయిన రైస్ మిల్లు మాధవరెడ్డి పేరు ఎక్కువగా వినపడటంతో ఆయన ఇంట్లో రెవెన్యూ అధికారులు సోదాలుచేసి పలు రికార్డులను, కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లను సీజ్ చేశారు. ఆయన పోలీసులకు, దర్యాప్తు అధికారులకు దొరకకుండా పరారీలో ఉన్నారు. ఇదే కోవలో ఎంపి మిథన్ రెడ్డి అనుచరుడు తట్టివారిపల్లికి చెందిన బాబ్ జాన్ గృహంలో సోదరులు నిర్వహించేందుకు పోలీసులు రెవెన్యూ సిబ్బంది ప్రయత్నించగా ఇళ్లకు తాళాలు వేయడానికి గమనించి వెను తిరిగారు. ఇదిలా ఉండగా వైసీపీలో ముఖ్య నాయకురాలు, వైసిపి ప్రభుత్వంలో ఏపీఎండిసి (మైనింగ్ శాఖ) చైర్ పర్సన్‌గా విధులు నిర్వహించిన మదనపల్లె మాజీ మున్సిపల్ చైర్మన్ షమీమ్ అస్లామ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో విజయవాడలోని మైన్స్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కూడా చైర్ పర్సన్‌గా ఉన్న షమీమ్ అస్లామ్ పాత్ర ఎంతవరకు ఉందో అధికారులు తేల్చాల్సి ఉంది. ఈ తరుణంలో మదనపల్లె స్థానికురాలైన షమీమ్ అస్లాం దేశం విడిచి విదేశాల్లో తల దాచుకున్నట్లు వార్తలు వినబడుతున్నాయి. పోలీసులు మాత్రం తమ విచారణను ఏమాత్రం బయటకు పొక్కకుండా గోప్యంగా నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా మదనపల్లె చెందిన మరికొంతమంది వైకాపా నాయకులు, ఎక్కువగా భూ వివాదాల్లో తల దూర్చిన పలువురి నాయకులపై కూడా పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో కొంతమంది నాయకులు ఇప్పటికే పట్టణం వదిలి అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సమాచారం. సబ్ కలెక్టర్ కార్యాలయం దహన ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని రాష్ట్ర డిజిపి, సీఐడీ చీఫ్ ను మదనపల్లికి పంపినా, రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియ మదనపల్లి లోనే మూడు రోజులు మకాం వేసి విచారణ చేపట్టినా, అన్ని కోణాల్లో పోలీసులు, ఇతరత్రా అధికారులు విచారణలు జరిపిన ఇంతవరకు సబ్ కలెక్టర్ కార్యాలయ దహన ఘటన కొలిక్కి రాకపోవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పోలీసులు మాత్రం దర్యాప్తును కొనసాగిస్తున్నామని, దర్యాప్తు ను ఎప్పుడు పూర్తి చేస్తామో ఇప్పుడే చెప్పలేమని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఇప్పటికే స్పష్టం చేశాడు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేసిన తర్వాతే బాధ్యుల్ని అరెస్టు చేస్తామని విలేకరులకు తెలిపారు. రెండు రోజుల క్రితం రెవెన్యూ ఛీఫ్ సిసోడియా మాట్లాడుతూ 2.16 లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ లో అయ్యాయని అందులో 4,400 ఎకరాలు రిజిస్ట్రేషన్ లు జరిగినట్లు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది చేతివాటం స్పష్టంగా కనబడుతోందని కొందరు సస్పెండ్ కావడం, మరి కొందరిని అరెస్టు చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలియజేయడంతో రాజకీయ నాయకులు, అధికారులు కుమ్మక్కై పెద్దఎత్తున భూ మార్పిడిలు చేశారని తేట తెల్లం అవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్ లో పెద్ద ఎత్తున భూ కుంభకోణాలు జరిగాయనడంలో సందేహం లేదు. దీంతో కబ్జాలకు పాల్పడిన రాజకీయ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ దర్యాప్తు మరెంత కాలం కొనసాగుతుందో,ఎవరెవరి భాగోతం బయట పడబోతుందో, ఎవరి భవిష్యత్తు ఎలా ఉండబోతోందో విచారణ అధికారుల్లో ఉంది. అంతవరకు వేచి చూడాల్సి ఉంది.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కొడుకు మోహిత్ రెడ్డి అరెస్ట్...!?



**తిరుపతి, సూర్య వాస్తవం:**ఎన్నికల సమయంలో తన ప్రత్యర్థి, టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిని చంపేందుకు పక్కా ప్లాన్ చేసిన చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని తిరుపతి పోలీసులు బెంగళూరులో అరెస్టు చేశారు.కానీ ఈ దాడికి అసలు సూత్రధారి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తర్వాత దర్యాప్తులో తేలింది. కాల్ రికార్డుతో పాటు ఆయన దాడి సమయంలో ఎస్వీయూ దగ్గరే ఉన్నారని ఆధారాలు దొరికాయి. దీంతో ఆయనపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలిసి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ ను మోహిత్ రెడ్డి దాఖలు చేశారు. కోర్టు తిరస్కరించింది. అప్పట్నుంచి ఆయన కనిపించడం లేదు. తన కుమారుడ్ని అరెస్టు చేస్తారని తెలిసిన తర్వాత చెవిరెడ్డి .. అసలు పులివర్తి నానికి గాయాలు కాలేదంటూ కొత్త నాటకాలు ప్రారంభించారని ప్రత్యర్థుల వాదన.అయితే మోహిత్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను నియమించారు. బెంగళూరులో ఉన్నట్లుగా తెలియడంతో వెళ్లి అరెస్టు చేశారు. తిరుపతి కోర్టులో ఆయనను ప్రవేశ పెట్టి జైలుకు పంపే అవకాశం ఉంది. పులివర్తి నానిపై దాడి సమయంలో ఆయన గన్ మెన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ దాడి దృశ్యాలు భయంకరంగా ఉన్నాయి.

# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

### -రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

**అనంతపురం, సూర్య వాస్తవం:** ప్రస్తుతం వ్యవసాయం చేయాలంటే.. పెట్టుబడులు పెరిగి భారంగా మారిందని.. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడమే సరైన పరిష్కారమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయ పడ్డారు. ఇదే అంశాన్ని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలాసార్లు చెప్పారని గుర్తు చేశారు. అనంత పురంలోని తన క్యాంపు కార్యాలయంలో పలువురు రైతులు పరిటాల సునీతను కలిసి నేటి వ్యవసాయ పరిస్థితుల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు తగ్గిస్తేనే వ్యవసాయం మనుగడ సాధ్యమవుతుందన్నారు. అనంతపురం లాంటి కరువు జిల్లాలో రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపడుతున్నారన్నారు. ప్రస్తుతం ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. అయితే అనంతపురం జిల్లాలో ఎక్కువమంది 5నుంచి 10 ఎకరాల వరకు భూములు ఉన్న రైతులే ఉన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పండ్ల తోటల పెంపకం పథకాన్ని 10 ఎకరాల లోపు రైతులకు కూడా వర్తింపజేయాలి. పరిమితిని పది ఎకరాలకు పెంచితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పెవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
ఇట్లు మీ....
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111